# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక








అమలాపురం | సంపుటి : 10 సంచిక : 16 | ఎడిటర్ : అయితాబత్తుల రాజశేఖర్ | శనివారం 08 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amlapuram Vol:10 Issue : 16 08-03-2025 Edirtor : AITHABATHULA RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ఏపీలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు గ్రాట్యుటీ పెంపు



**అమరావతి మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు గొప్ప గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలో పని చేస్తున్న వర్కర్లు, హెల్పర్లకు గ్రాట్యుటీ పెంచాలని నిర్ణయం తీసుకుంది. 62 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి మెరుగైన ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ పెంపు నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, అంగన్వాడీ మెయిన్, మినీ వర్కర్లకు రూ. లక్ష, హెల్పర్లకు రూ. 40 వేల చొప్పున సర్వీసు ముగింపు సమయంలో గ్రాట్యుటీగా చెల్లించనున్నారు.

**మహిళా దినోత్సవ సభలో ప్రకటన**

ఈ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమయ్యారు. రేపు ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరుగనున్న మహిళా దినోత్సవ సభలో ఆయన ఈ ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు కూడా త్వరలో జారీ అయ్యే అవకాశముంది. అంగన్వాడీ ఉద్యోగులు పిల్లల పోషణ, మాతాశిశు ఆరోగ్య సంరక్షణలో కీలక భూమిక పోషిస్తుంటారు. అయితే, చాలా కాలంగా తాము తగిన గుర్తింపు పొందలేదని, తమకు తగిన ఆర్థిక సహాయం లభించట్లేదని వర్కర్లు, హెల్పర్లు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

**లక్షలాది మంది అంగన్వాడీ వర్కర్లలో సంతోషం**

ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం లక్షలాది మంది అంగన్వాడీ వర్కర్లకు ఉపశమనాన్ని కలిగించనుంది. ఈ గ్రాట్యుటీ పెంపుతో వారి భవిష్యత్తు ఆర్థిక స్థిరత్వం మరింత మెరుగుపడనుంది. దీని వల్ల వర్కర్లు మరింత నిబద్ధతతో తమ పనిని కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. గతంలో అంగన్వాడీ వర్కర్లు తమ వేతనాల పెంపు, సర్వీసు ప్రయోజనాల పెంపు కోసం అనేక నిరసనలు నిర్వహించారు. ఇప్పుడు ప్రభుత్వం వారి కోసం ప్రత్యేకంగా ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమైన పరిణామంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

**మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి**

ఈ నిర్ణయం అమలయ్యేందుకు సంబంధించిన

- తరువాయి 2లో..

## ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం...

- ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ
- పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు
- పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం



**అమరావతి మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది. పంచాయతీరాజ్,

- తరువాయి 2లో..



## శరవేగంగా అమరావతి హైవే పనులు



**అమరావతి మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేషనల్ హైవేల ప్రాజెక్టులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే రాష్ట్ర రాజధాని అమరావతి మీదుగా జాతీయ రహదారి నిర్మాణ పనులు పురోగమిస్తుండగా, విశాఖపట్నం జిల్లాలో అనేక ఏళ్లుగా ఎదురు చూస్తున్న కీలకమైన నేషనల్ హైవే విస్తరణకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పెందుర్తి-బొడ్డవర 516బి జాతీయ రహదారి విస్తరణ పనులకు రూ.782.91 కోట్ల అంచనా వ్యయం కేటాయించారు.

**నేషనల్ హైవే**

నేషనల్ హైవే విస్తరణలో మరో ముఖ్యమైన ప్రాజెక్ట్ నంద్యాల జిల్లా చాగలమర్రి నుంచి ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గం వేంపల్లె వరకు 78.95 కిలోమీటర్ల మేర సాగుతోంది. నేషనల్ హైవే 440లో విస్తరణ పనుల కోసం గత డిసెంబరులో రూ.1059 కోట్లతో టెండర్ ప్రక్రియ ముగియగా, భూసేకరణ పూర్తయింది. ఈ నెల 8వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం నుండి వర్చువల్ విధానంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.

**రహదారుల పనులు**

అమరావతికి కనెక్ట్ అయ్యే రహదారుల పనులు వేగంగా సాగుతున్నాయి. గత నెల 27న ఈ రోడ్డు నిర్మాణానికి టెండర్లు ఖరారు కాగా, పనులు త్వరలో ప్రారంభమవనున్నాయి. ముఖ్యంగా అమరావతికి కనెక్ట్ చేసే రహదారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. కేంద్ర

- తరువాయి 2లో..

## నాగార్జున యూనివర్సిటీ బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్ కలకలం

**గుంటూరు మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో బీఈడీ (B.Ed) పరీక్షల ప్రశ్నాపత్రం లీక్ కావడం విద్యార్థులలో ఆందోళన రేపింది. బీఈడీ మొదటి సెమిస్టర్‌కు సంబంధించిన 'ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్‌మెంట్' పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందే పేపర్ బయటకు రావడం చర్చనీయాంశమైంది. దీనిపై కాలేజీల యాజమాన్యాలే ఈ లీక్‌కు కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రశ్నాపత్రం లీక్ ఎలా జరిగింది?**

ప్రత్యేక భద్రతా చర్యలు ఉన్నప్పటికీ, పరీక్ష ప్రారంభానికి కొద్దిసేపటి ముందు ప్రశ్నాపత్రం




బయటకు రావడం అనుమానాస్పదంగా మారింది. సాధారణంగా, విశ్వవిద్యాలయం %జణ (జశీఎజ్ఖూఖ్ ణఅంఎ%) రూపంలో ప్రశ్నాపత్రాన్ని సంబంధిత పరీక్షా కేంద్రాలకు పంపిస్తుంది. పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు మాత్రమే %జణ% తెరచి పేపర్ ప్రింట్ అవ్వాలి. అయితే, ఈ వ్యవస్థలో ఏదో ఒక లోపం వల్ల లేదా కొందరి మానవ తప్పిదం వల్ల ప్రశ్నాపత్రం ముందుగానే లీకైనట్లు

- తరువాయి 2లో..

## ఏపీలో ఏప్రిల్ 24 నుండి వేసవి సెలవులు?

**అమరావతి, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగు రాష్ట్రాల్లో వేసవి సెలవుల షెడ్యూల్‌పై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించడంతో, ప్రభుత్వాలు ముందస్తుగా స్కూల్ టైమింగ్‌లు, సెలవులను నిర్ణయించడానికి కసరత్తు చేస్తున్నాయి.

**వేసవి సెలవుల షెడ్యూల్**

తాజా నివేదికల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 24 నుండి విద్యార్థులకు వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. స్కూల్స్ మళ్లీ జూన్ 12 నుంచి తిరిగి తెరుచుకునే అవకాశం ఉంది. అదే విధంగా, తెలంగాణలో కూడా ఈ నెలలో ఒంటిపూట బడులు అమల్లోకి



రానున్నాయి. పాఠశాలలు దాదాపు 45 రోజులకు పైగా మూసి ఉంటాయని తెలుస్తోంది. అయితే అధికారికంగా ప్రభుత్వం ఇంకా ఖరారు చేయలేదు.

**ముందస్తు సెలవులు**

ఈ వేసవి చాలా తీవ్రమైనదిగా మారే సూచనలు ఉన్నాయని వాతావరణశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అత్యధికంగా 45ీ%జ%

- తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు నామినేషన్ దాఖలు





**అమరావతి, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారిణి వనితారాణికి నాగబాబు నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటిస్తాం .. మంత్రి నారా లోకేష్

- వారి బదీలలకు ప్రత్యేక చట్టం చేస్తాం
- టీచర్లపై అధికభారం మోపితే నష్టపోయేది విద్యార్థులే
- విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్రే కీలకం
- మెగా డిఎస్సీపై టీచర్ల సంఘాలతో చర్చలు జరుపుతున్నాం
- శాసనసభలో ప్రకటించిన మంత్రి నారా లోకేష్



**అమరావతి, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తే చాలు కేసులు పడేవని, దీంతో ఆ నోటిఫికేషన్ ఎటూ తేలేది కాదని అన్నారు మంత్రి నారా లోకేష్

- తరువాయి 2లో..

## పోసానికి కస్టడీ పొడిగింపు

**అమరావతి, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వైసీపీ మాజీ నేత, నటుడు పోసాని కృష్ణమురళి కి బిగ్ షాక్ తగిలింది. రెండు రోజులు పాటు పోలీస్ కస్టడీకి ఇస్తూ నరసరావుపేట కోర్టు అనుమతించింది. ఈ మేరకు పోసానికి రేపు, ఎల్లుండి పోలీసులు విచారించనున్నారు. పోసాని కోరితే లాయర్ సమక్షంలో విచారణ చేయాలని సూచించింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై విచారణను సోమవారానికి వాయిదా వేసింది. కాగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పోసాని కృష్ణమురళిపై నరసరావుపేట టుటౌన్ లో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఇప్పటికే పోసానిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు



- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
మార్చి 8,
శనివారం 2025



# మిమ్మల్ని తీసుకెళ్లడానికి వస్తున్నాం..

## వ్యోమగాములకు ట్రంప్ సందేశం



**వాషింగ్టన్: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ 9 నెలలుగా చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. త్వరలోనే వారు భూమి మీదకు రానున్నట్లు పలు మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. సునీత కూడా మంగళవారం ఐఎస్ఎస్ నుంచి విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే భూమి మీదకు చేరుకుంటానని తెలిపారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. 'మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాం.. తీసుకెళ్లడానికి వస్తున్నాం' అని వ్యోమగాములకు సందేశం పంపిస్తూ భరోసా ఇచ్చారు. అత్యంత అసమర్థ అధ్యక్షుడి పాలన(బైడెన్) కారణంగానే ఇంతకాలం మీరు చిక్కుకుపోయారని.. వారిని భూమి పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు.**

వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తోందని విమర్శించారు. ఇకపై అలా జరగనివ్వనని ఆయన పేర్కొన్నారు. వ్యోమగాములను సురక్షితంగా భూమి పైకి తీసుకొచ్చే బాధ్యతను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు అప్పగించినట్లు ట్రంప్ వెల్లడించారు. దాదాపు రెండు వారాల్లో మస్క్ స్పేస్ఎక్స్ క్యాప్సూల్‌ను ప్రయోగించడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

ప్రణాళిక ప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. సునీతా విలియమ్స్, విల్‌మోర్‌లు అప్పటినుంచి ఐఎస్ఎస్‌లోనే ఉంటున్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి నాసా స్పేస్ఎక్స్‌తో కలిసి పనిచేస్తోంది. ఈ ఇద్దరు వ్యోమగాములను తీసుకురావాలంటే అంతకంటే ముందు కొందరిని ఐఎస్ఎస్‌కు పంపించాల్సి ఉంటుంది. ఈ ప్రయోగం చేపట్టడానికి స్పేస్ఎక్స్ సమయం కావాలనడంతో ఈ ఆలస్యం జరిగిందని గతంలో అధికారులు పేర్కొన్నారు.

తాజాగా వ్యోమగాములు స్పేస్ నుంచి మీడియాతో మాట్లాడారు. తమ కోసం మార్చి 12న స్పేస్ఎక్స్‌కు చెందిన క్రూ-10 అంతరిక్షనౌక రానుందని, నౌకలో కొత్తగా ఐఎస్-ఎస్‌లోకి వచ్చే వ్యోమగాములు తమ బాధ్యతలు తీసుకోనున్నారని చెప్పారు. తర్వాత మార్చి 19న ఆ నౌకలోనే తిరిగి భూమి మీదకు తాము బయల్దేరనున్నామని తెలిపారు. అయితే ట్రంప్ తాజా ప్రకటనతో వారిని భూమిపైకి తీసుకు వచ్చేందుకు స్పేస్ఎక్స్ చేపట్టిన చర్యలను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది.

# ఎల్‌కేజీ విద్యార్థి పీహెచ్‌డీ హోల్డర్‌కి ఉపన్యాసం ఇచ్చినట్లు ఉంది

## కేంద్రంపై స్టాలిన్ సెటైర్లు





**చెన్నై:** తమిళనాడులో హిందీ భాష విషయమై రాజకీయం పీక్ స్టేజ్‌కు చేరుకుంది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కేంద్రమంత్రుల మధ్య విమర్శలు చోటుచేసుకుంటు న్నాయి. స్టాలిన్ వ్యాఖ్యలకు తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కౌంటరిచ్చారు. తమిళ భాషకు కేంద్రం తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. తమిళం విషయంలో స్టాలిన్ రాజకీయం సరికాదన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తమిళనాడులోని రాణిపేటలో పర్యటిస్తున్నారు. శుక్రవారం సీఐఎస్ఎఫ్ కార్యక్రమానికి అమిత్ షా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ ..'ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో ఉన్నత విద్య కోసం తమిళ భాషలోనే సిలబస్ తీసుకొస్తాం. వీలైనంత త్వరగా చర్యలు చేపడతాం. తమిళ భాష అభివృద్ధి, సంస్కృతికి కట్టుబడి ఉన్నాం. దేశంలో ప్రాంతీయ భాషలు అన్నింటినీ గౌరవిస్తాం. ఇప్పటివరకు సీఏపీఎఫ్ నియామకంలో మాతృభాషకు స్థానం లేదు. ఈ నేపథ్యంలో యువతకు నష్టం జరుగుతోందని ప్రధాని మోదీ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నారు. అన్ని భాషలతో పాటు తమిళంలో కూడా సీఏపీఎఫ్ పరీక్షలు నిర్వహించాలని మోదీ నిర్ణయించారు. ఇప్పటికైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సీఎం స్టాలిన్ మానుకోవాలి' అని కామెంట్స్ చేశారు.

అంతకుముందు, కేంద్రంపై సీఎం స్టాలిన్ విరుచుకుపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై ఆయన విమర్శలు చేశారు. స్టాలిన్ ట్విట్టర్ వేదికగా..'విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎప్పటికీ గెలవని యుద్ధం మొదలుపెట్టారు. చెట్టు ప్రశాంతంగా ఉండాలని అనుకున్నా.. గాలి రాకుండా మాత్రం ఉండదు కదా!. అలాగే.. భాష విషయంలో ఆయన మమ్మల్ని రెచ్చగొడుతున్నారు. అందుకే ఆయనకు వరుసగా లేఖలు రాస్తున్నాం. ఎన్ఈపీని తిరస్కరిస్తున్న తమిళనాడు.. ఇప్పటికే విద్యావిధానంలో అనేక లక్ష్యాలను సాధించింది. త్రిభాష విషయంలో.. ఎల్‌కేజీ విద్యార్థి పీహెచ్‌డీ హోల్డర్‌కి ఉపన్యాసం ఇచ్చినట్లు ఉంది ఆయన తీరు. మేం ఢిల్లీ ఆదేశాలను తీసుకోం. త్రిభాషా విధానంపై బీజేపీ సర్కారు చేస్తున్న సంతకాల ప్రచారం హాస్యాస్పదంగా ఉంది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అంశాన్నే ప్రధాన అజెండాగా చేసుకొని బరిలో దిగాలని సవాల్ విసురుతున్నా. పథకాల దగ్గర నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇచ్చే అవార్డుల వరకు అన్నింటికీ హిందీ పేర్లను పెట్టారు. దేశంలో అధికంగా ఉన్న హిందీయేతర ప్రజలను ఇది ఉక్కిరిబిక్కిరి చేస్తుంది' అని స్టాలిన్ చెప్పుకొచ్చారు.

# విరోధం వద్దు.. కలిసి పనిచేద్దాం

## భారత్‌కు చైనా మంత్రి సూచన



**బీజింగ్ : న్యూఢిల్లీ-బీజింగ్ పరస్పరం విరోధం పెంచుకొనే కంటే భాగస్వాముల్లా కలిసి పనిచేయడం ఉత్తమమని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ అభిప్రాయపడ్డారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆసియాలోనే కీలకమైన తమ రెండు దేశాల మధ్య సహకారం అత్యంత ముఖ్యమన్నారు. దీనిని ఆయన సమన్వయంతో చేసే నృత్యంతో పోల్చారు.**

"చైనా-భారత్ భాగస్వాములుగా పరస్పర విజయానికి సహకరించుకోవాలి. దీనిని సాధించడానికి డ్రాగన్-ఎలిఫెంట్ డ్యాన్స్ ఒక్కటే ఇరుపక్షాలకు ఉన్న సరైన మార్గం" అని వాంగ్ యీ వ్యాఖ్యానించారు. ఇరుదేశాలు పరస్పరం చిన్నబుచ్చుకోవడం కంటే.. ఒకరికొకరు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారమే రెండు దేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాలను బలోపేతం చేస్తుందన్నారు.

ఇక న్యూఢిల్లీ-బీజింగ్ మధ్య మెరుగైన సంబంధాలు ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ సౌత్ దేశాలకు కూడా ప్రయోజనమన్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసి.. అంతర్జాతీయ వేదికలపై గ్లోబల్ సౌత్ (పేద దేశాల) స్థానాన్ని శక్తిమంతం చేస్తుందన్నారు. ఇరుదేశాల మధ్య వివాదాలను దౌత్యమార్గంలో పరిష్కరించుకొంటామని.. సమష్టి ప్రయోజనాలను కాపాడుకోవడానికి సహకారం అవసరమని వాంగ్ అభిప్రాయపడ్డారు. "చర్చల ద్వారా పరిష్కారం కానీ సమస్యే లేదు. అదే సమయంలో సహకారంతో చేరుకోలేని లక్ష్యాలు లేవు" అని వెల్లడించారు.

దక్షిణాఫ్రికాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల భేటీలో భారత మంత్రి జైశంకర్‌తో చైనా మంత్రి వాంగ్ యీ భేటీ అయ్యారు. ఆ తర్వాత కొన్ని వారాల్లోనే ఈ ప్రకటనలు వెలువడ్డాయి. వాస్తవానికి 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత ఇరుదేశాల మధ్య సంబంధాలు అట్టడుగుస్థాయికి పడిపోయాయి. ఆ తర్వాత పలు విడతలుగా ఇరుదేశాలకు చెందిన దౌత్యవేత్తలు, సైనికాధికారులు చర్చలు జరిపారు. 2024లో ప్రధాని మోదీ-చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో భేటీ అయ్యారు. ఆ తర్వాతనే సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఉన్నచోట్ల నుంచి ఇరుదేశాల బలగాలు వెనక్కి తగ్గి పాత స్థితికి చేరుకొన్నాయి. మరోవైపు ఈ ఏడాది చైనా షాంఘై సహకార సంస్థ సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోంది. భారత ప్రధాని మోదీ అందులో పాల్గొనడం అత్యంత కీలకంగా మారనుంది.

# అన్ని థియేటర్లలో టికెట్ ధర రూ.200: కర్ణాటక సీఎం



**కర్ణాటక : 2025-26కు సంబంధించిన కర్ణాటక బడ్జెట్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.4,08,647 కోట్ల బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాలు, మతపరమైన కేటాయింపులు, సినిమా ప్రమోషన్స్, మహిళా సాధికారికత వంటి అంశాల గురించి ఈసారి బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించారు.**

సినీ రంగానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను సిద్ధ రామయ్య ప్రభుత్వం సభ ముందుకు తీసుకువచ్చింది. ఆ రంగాన్ని ప్రోత్సహించడం కోసం సినిమా టికెట్ ధరలను రూ.200గా నిర్ణయించాలనుకుంటున్నట్లు చెప్పారు. మల్టీప్లెక్స్‌లతో సహా రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో అన్ని షోలకు ఇదే రేటు ఉంటుందని ఆయన తెలిపారు. సామాన్యులకు కూడా సినిమాను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కన్నడ సినిమాలను ప్రమోట్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను సైతం అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మైసూర్‌లో ఒక ఫిల్మ్‌సిటీ నిర్మించేందుకు 150 ఎకరాల భూమిని ఇస్తున్నట్లు ప్రకటించారు. దీని నిర్మాణానికి రూ.500 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు.

# "ఆ తుపానుకు చెప్పండి.. అదుపులో ఉండమని": ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



**ఢిల్లీ : అనుభవం లేకపోయినా ఒకేసారి ఉన్నత పదవిని చేపట్టడం ఎలా ఉందని ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు ప్రశ్న ఎదురైంది. ఓ జాతీయమీడియా సంస్థతో మాట్లాడుతూ దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఉర్దూ కవి రహత్ ఇందోరి రాసిన షాయరీని ప్రస్తావించారు. "నేను కొమ్మల నుంచి రాలిపోయే ఆకును కాను.. ఎవరైనా ఆ తుపానుకు కాస్త చెప్పండి.. అదుపులో ఉండమని" అంటూ బదులిచ్చారు.**

"ముఖ్యమంత్రిని కావడం నా కల కాదు. నా దారిలో నేను పని చేసుకుంటూ ముందుకెళ్లాను. ఈ పదవి లాటరీ కాదు. మన దేశంలో మహిళలపై ఉన్న గౌరవానికి ఇది చిహ్నం. మహిళలకు గుర్తింపు ఇవ్వాలనే సిద్ధాంతంతో సీఎంగా నన్ను నియమించినందుకు ప్రధాని మోదీ, పార్టీ నేతలకు కృతజ్ఞతలు. ఈ నిర్ణయం దేశ మహిళలకు మంచి సందేశాన్ని ఇస్తుంది" అని గుప్తా వెల్లడించారు. గత ప్రభుత్వాల పాలనలోని లోపాలను సరిదిద్దేందుకు, అవినీతిని పారదోలేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల విజయంతో రేఖా గుప్తా ఢిల్లీ సీఎంగా నియమితులయ్యారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమెకు ఈ అవకాశం దక్కింది. సీఎంగా ఎన్నికైన వెంటనే ఆప్ విమర్శలు చేయడంతో ఆమె దీటుగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ ఢిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను రేఖా గుప్తా తిప్పికొట్టారు. "కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా..?" అని దీటుగా బదులిచ్చారు.

# కెనడా ఉత్పత్తులు మాకు అవసరం లేదు: ట్రంప్



**కెనడా : కెనడా, మెక్సికో దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సుంకాల పెంపు అమలును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ నిర్ణయంపై ఆయన వెనక్కి తగ్గారు. ఆ దేశాల నుంచి దిగుమతి అయ్యే పలు సరకులపై సుంకాల పెంపు కార్యక్రమాన్ని నెల రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన కెనడా అగ్రరాజ్యంపై విధిస్తున్న సుంకాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ ఉత్పత్తులతో సంబంధం లేకుండా అమెరికా అడవుల్లోని కలపను వినియోగించుకునేలా ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.**

'కెనడా అధిక సుంకాలు విధిస్తుంది. మా దేశ పాల ఉత్పత్తులపై 250 శాతం సుంకాలు వసూలుచేస్తోంది. కలపపై కూడా అత్యధికంగా సుంకాలు విధిస్తోంది. ఆ దేశ కలపపై ఆధారపడకుండా మా అడవుల్లోని కలపను వినియోగించేలా ఉత్తర్వులపై సంతకం చేస్తాను. మా దగ్గర అత్యుత్తమ కలప ఉంది. ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయం సమృద్ధిని సాధించుకోగలం' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఏప్రిల్ 2వ తేదీ నుంచి పరస్పర సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇక, మెక్సికోకు సంబంధించిన పలు సరకులపై కూడా సుంకాల విధింపు కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ దేశాధ్యక్షురాలు క్లాడియా షేన్‌బాతో మాట్లాడిన అనంతరం ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. అక్రమ చొరబాట్లు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తామని ఆమె హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కెనడా, మెక్సికోతోపాటు చైనాపై డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించడం ఆయా దేశాలతో వాణిజ్య యుద్ధానికి కారణమైంది. దీంతో ఆయా దేశాలు ప్రతీకార సుంకాలు విధించే పనిలో పడ్డాయి. అమెరికా నుంచి దిగుమతయ్యే 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై కెనడా 25 శాతం సుంకం విధించింది. ఈక్రమంలో ట్రూడో ప్రతీకార సుంకాలపై అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారంలో కొనసాగడానికి సుంకాల వివాదాన్ని ట్రూడో వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. కెనడా ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న విషయాన్ని తెలుసుకోవాలని తాను ప్రయత్నించినప్పటికీ.. అక్కడినుంచి ఎటువంటి సమాధానం రాలేదన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శనివారం 08 మార్చి 2025

# ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాలు ప్రజలకు వరం

## అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆర్థిక భారంతో మందులు కొనలేని పరిస్థితులలో ఉన్న పేద వర్గాలకు ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాలు ఒక వరంగా మారాయని స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాల 7వ వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలలో దాదాపు 50 నుంచి 90 శాతం అతి తక్కువ ధరలకే బ్రాండెడ్ మందులతో సమానమైన నాణ్యత కలిగిన మందు లు లభిస్తాయన్నారు తెలిపారు. అన్ని రకాల జబ్బులకు ఈ కేంద్రాలలో మందులు లభిస్తాయ న్నారు. ఈ కేంద్రాలలో బీపీ, షుగర్, కిడ్నీ, క్యాన్సర్, థైరాయిడ్ ఇతర అనేక రకాలైన జబ్బులకు మందులు లభిస్తాయని తెలిపారు. ఆర్థిక భారంతో మందులు కొనలేని పరిస్థితులలో ఉన్న వాళ్లకు ఈ కేంద్రాలు ఒక మంచి అవకాశమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశమంతటా వేలాది కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ఈ పీఎం జన్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన మందులు తక్కువ ధరలకు అందించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన పీఎం జన ఔషధీ జనరిక్ షాపులను సద్వినియోగం చేసుకోవా లన్నారు.ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం తక్కువ ధరలకు మెరుగైన జన ఔషధీ మందులు లభిస్తు న్నాయన్నారు ఈ ప్రాంత ప్రజలు పీఎం జన ఔషధ జనరిక్ షాపులను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవ నాన్ని కొనసాగించాల న్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ బ్రాండెడ్ మందులు శస్త్రచికిత్సా వినియోగ వస్తువుల యొక్క అధిక ధర కారణంగా గ్రామీణ ప్రాంతాల నుండి చాలా మంది ప్రజలు తగిన ఆరోగ్య సంరక్షణ చికిత్స లను పొందలేకపోతున్నారని, ఇలాంటి పరిస్థితుల లో నిరుపేదలకు ఈ యొక్క జన ఔషధీ కేంద్రాలు వారి పాలిట కల్పతరువుగా మారి వైద్య సేవలు సులభంగా పొంద గలుగుతున్నార న్నారు. భారత ప్రభుత్వ ప్రధాన చొరవ, ప్రధాన మంత్రి జన్ ఔషధి యోజన, సరసమైన మరియు అధిక-నాణ్యత ఆరోగ్య సంరక్షణ సేవల ను పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వారికి చవకైన ఆరోగ్య సంరక్షణను అందించ డానికి ప్రయత్నిస్తుంద న్నారు. జిల్లా వైద్య అ రోగ్య శాఖ అధికారి ఎం దుర్గా రావు దొర మా ట్లాడుతూఅభాగ్యులకు ఆర్థికంగా సహాయం చేసేందుకు ప్రధాన మంత్రి జన్ ఔషధి కేంద్ర యోజన జన్ ఔషధి కేంద్రాలను స్థాపించడం ద్వారా, ప్రజలు తక్కువ ధరలో బ్రాండెడ్ మందులతో సమానంగా ఔషధ ఔషధాలను పొందగ లుగుతున్నారన్నారు వార్షికోత్సవం పురస్కరిం చుకొని ఆసుపత్రిలోని రోగుల వ్యాధి నివారణ ఔషధాలను ఉచితంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 10 జన ఔషధీ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ కార్తీక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకరరావు, డ్రగ్ ఇన్స్పెక్టర్ రూపేష్ మున్సిపల్ కమిషనర్ రాజు ప్రజాప్రతి నిధులు ఎం ప్రభాకర్ ఏ జయలక్ష్మి పి ధర్మపాల్ నల్ల చిట్టిబాబు వలవల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు



# విదేశాలకు వెళ్లే వరకు హెల్ప్ డెస్క్ ఎంతో ఉపయోగపడుతుంది...

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్థానికంగా సరైన ఉపాధి దొరకక విదేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించు కోదలచినవారు, విదేశాల వెళ్లి వివిధ కారణాల తో తిరిగి వచ్చి మరలా వెళ్లాలనుకునే వారు విద్యాభ్యాస నిమిత్తం కుటుంబాలతో వెళ్లే వారి సౌకర్యార్థం విదేశీ వ్యవ హారాల హెల్ప్ డెస్క్ ను వారం రోజుల లో స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం నందు ఏర్పాటు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ నందు కోఆర్డినే షన్ సెక్షన్ పోస్టల్ సూపరింటెం డెంట్ లతో సమావేశం నిర్వహించి హెల్ప్ డెస్క్ విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశాలకు వెళ్లదలచిన భారతీ య పౌరులకు సహాయం అందించే ఒక ముఖ్య మైన మార్గదర్శిని గా ఈ హెల్ప్ డెస్క్ పనిచేస్తుం దన్నారు ఇది పలు రకాల సేవలను అందిస్తుందన్నా రు. ముఖ్యంగా ఏజెంట్ల, సంప్రదింపుదారుల ద్వా రా విదేశాలకు వెళ్లి మోస పోకుండా ఈ విభాగం తో ద్పాటును అందిస్తుంద న్నారు. విదేశాలకు వెలగల్చిన వారు నేరుగా ఈ హెల్ప్ డెస్క్ ను ఆశ్ర యిస్తే 18 దేశాలలో విద్యా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పనకు మార్గ నిర్దేశం చేస్తూ ప్రభుత్వపరంగా పాస్పోర్ట్ వీసా అనుమ తులకు సహకరిస్తుందన్నారు. 18 దేశాలలో ఆహారపు అల వాట్లు ఆచార వ్యవహా రాలు భౌగోళిక స్థితిగతులు అత్యవసర సందర్భంలో అనుసరించాల్సిన వ్యూహాలు వీటన్నింటిపై ముందుగా ఒక్కొక్క దేశానికి సంబంధించి ఒక్కొక్క కరపత్రాన్ని ముద్రించి అందించడం జరుగు తుందని తెలిపారువిదేశాలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటుగా వీసా, పాస్పోర్ట్ సంబంధిత సమాచారంతో జాగృతం చేస్తూ హెల్ప్ డెస్క్ అన్ని అంశాలను పరిశీలించి పోస్టల్ డిపార్ట్మెంట్ కు పాస్పో ర్ట్ కోసం సిఫార్సు చేస్తుంద న్నారు. తదుపరి వీసా పొం దేందుకు సూచనలు చేయడం జరుగు తుందన్నారు ఇకపై కోనసీమ జిల్లా ప్రజలు సామా జిక ప్రసార సాధనాలలో వచ్చే విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వదంతులు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి వదంతులు వచ్చిన సందర్భంలో వదంతులు మోసపూరిత మైనవా నిజమైనవా కావా అనే సందేహాలు ఉంటే 08856-236 388 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు ఎట్టి పరిస్థితుల లోనూ ఏజెంట్లను సంప్రదింపుదారులను నమ్మి మోసపోవద్దని నేరుగా హెల్ప్ డెస్క్ ను ఆశ్రయించి చట్టబద్ధంగా విదేశాలలో అవకాశా లను అంది పుచ్చుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ముందు గా హెల్ప్ డెస్క్ లో అన్ని అంశాలు ధ్రువీకరించిన తదుపరి పాస్పోర్ట్ కొరకు పోస్టల్ శాఖకు సిఫార్సు చేస్తారని వారు పాస్పోర్టు కొరకు చర్యలు చేపడ తారని తదుపరి సంబం ధిత వీసా జారీకి సూచ నలు డెస్క్ ద్వారా ఇస్తారన్నారు. అదేవిధంగా విదేశాలలో అర్హతకు తగ్గ ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నది లేనిది డెస్క్ ద్వారా పూర్తి సమాచారాన్ని అందించేందుకు నలుగురు సిబ్బంది తో కూడిన హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు ఆ యొక్క దేశాలలో ఉన్న ఉద్యోగాలు భౌగోళిక పరిస్థితులు ఆహారపు అలవాట్లు ఆచార వ్యవహారాలు గూర్చి కరపత్రం ద్వారా తెలియజేస్తారని ఆ దేశపు విదేశీ వ్యవహారాల అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రవాస భారతీయులను అన్ని అనుమతులతో పంపిం చేందుకు చర్యలు తీసుకుం టారన్నారు. అదేవిధంగా విదేశాలకు వెళ్లి వచ్చినవారు ద్వారా అక్కడి సమాచారాన్ని మరియు విదేశాలకు వ్యక్తు లను పంపే ఏజెంట్లు సంస్థలు ద్వారా కూడా సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని తెలిపారు. వీటన్నింటినీ క్రోడీకరించి విదేశాలకు వెళ్లే వారికి తగు మార్గ నిర్దేశం చేస్తూ చట్టపరంగా వెళ్లేందుకు చర్యలు గైకొనడం జరు గుతుందన్నారు. సర్టిఫికేషన్ విధివిధానాల నమూనాలను రూపొందించాలని డిఆర్ఓను ఆదేశించారు. ఈ యొక్క హెల్ప్ డెస్క్ కు నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి, సమన్వయ కర్తగా వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, హెల్ప్ డెస్క్ సిబ్బందిగా సత్తిబాబు, నాగేంద్ర కానిస్టేబుళ్ళను ఎస్ బి సఫియా, జి నాగ సుశీల గ్రామ సచివాలయ మహిళ కానిస్టేబుళ్లను నియమిం చడం జరిగిందన్నారు. వీరు ఉదయం 10 గంటల నుండి సాయం త్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటా రన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, డిఆర్ఓ మరియు నోడల్ అధికారి బిఎల్ ఎన్ రాజకుమారి సమన్వ యకర్త జి రమేష్ ఇండియన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్ నవీన్ కుమార్, పోస్టల్ అధికారి అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.



# స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం జె.సి టి.ని శాంతి



**అమలాపురం, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన సెంటర్ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరిం చుకొని అవకాశాల్లో సగం అన్నింటా సగం, మహి ళల హక్కులు సాధికారత, సమానత్వం కోసం బాల్యవివాహాలు నిరోధం వంటి అంశాలపై నినాదాలు చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలతో అంగరంగ వైభవ%శీ%గా నిర్వహించిన ర్యాలీనీ ఆమె స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మూర్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు పూజలందు కుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. భవిష్యత్తులో వివక్షత లేని సమాజం వైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఆమె సూచిం చారు. కాని దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతికి చరమగీతం పాడాలని ఆమె స్పష్టం చేశారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారన్నారు.

సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించు కోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజేస్తున్నారన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. మానవ వనరుల సంపూర్ణ వినియోగంలో వీరి పాత్ర కూడా చాలా కీలకమన్నారు. రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికి తామేమీ తీసిపోమని చాటిచెపుతోంది నేటి స్త్రీ శక్తి అన్నారు. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారన్నారు. కార్యేషు దాసీ.. కరణేషు మంత్రీ.. భోజ్యేషు మాతా.. శయనేషు రంభా' అని కవి చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతడికి మనుగడే లేదన్నారు. ఈ కార్య క్రమంలో ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, డి ఆర్ డి ఏ మెప్మా సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# భవన, ఇతర నిర్మాణ, అసంఘటిత రంగ కార్మికుల పిల్లలకు ఐఎస్ఆర్ చేపట్టాలి




**అమలాపురం, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భవన, ఇతర నిర్మాణ, అసంఘటిత రంగ కార్మికుల కు చెందిన 21-24 మధ్య వయస్సు గల పిల్లలకు పీఎం ఇంటర్న్షిప్ స్కీమ్ రిజిస్ట్రే షన్(ఐఎస్ఆర్) ప్రక్రియ చేపట్టాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప కార్మిక కమిషనర్ టి నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు భవన నిర్మాణ, ఆసంఘటిత రంగ కార్మికుల పిల్లలందరూ నిరు ద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు ఇంటర్న్షిప్ స్కీమ్కు అర్హత సాధించడానికి ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉం డాలని, ఐటీఐ నుంచి సర్టిఫికెట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుంచి డిప్లొమా లేదా బీఏ, బీఎస్సీ, బీకాం, బీసీఏ, బీబీఏ లేదా బీఫార్మ్ వంటి డిగ్రీ కలిగి ఉండాల న్నారు. ఆన్లైన్ లేదా దూర విద్య ప్రోగ్రామ్లలో నమో దు చేసుకున్న విద్యార్థు లు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హుల న్నారు. అభ్యర్థి వయసు 21 నుంచి 24 సంవత్స రాల మధ్య మాత్రమే ఉండాలన్నారు. మార్చి 12 వరకు గడువు ఉందని మార్చి 12వ తేదీ లోగా %జూఎఱత్‌వతీఅ ఓష్ట్రఱజూ.ఎఝ. స్త్రశీఙ.ఱఅ% లాగిన్ అయ్యి దరఖాస్తు చేసుకుని ఆ యొక్క పథక లబ్ధిని పొందాలని ఆమె ప్రకటనలో కోరారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు సర్వం సిద్ధం

## జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి



**అమలాపురం, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఈనెల 8వ తేదీ శనివారం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి తెలిపారు. శుక్రవారం స్థానిక సత్య నారాయణ గార్డెన్స్ నందు వేడుకలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె పరిశీ లించారు ముఖ్య అతిథుల ప్రసంగాలు మహిళ లను గౌరవించడం అధికా రికంగా గుర్తింపు ఇవ్వడం లక్ష్యంగా ఈ వేడుకలను నిర్వహించి నట్లు తెలిపారు, పలు సాంస్కృతిక కార్యక్ర మాలు, సత్కార వేడుకలు, అవగాహన కార్యక్రమాలు, వివిధ శాఖలకు సంబంధించి ఉత్తమంగా నిలిచిన సంక్షేమ పథకాల స్టాల్స్, అదేవిధంగా వివిధ పథకాల నిర్వహణ తీరు పట్ల లబ్ధిదారుల ప్రజాభిప్రాయ సేకరణ అంశాలు ఉంటాయని ఆమె తెలిపారు అదేవిధంగా వేదిక సౌకర్యాలు, భద్రతా చర్యలు ఇతర ప్రాధా న్యతా ఏర్పాట్ల ను సమీక్షించి, వేడుకలను విజయవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన మార్పులను చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత దిశగా పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్ ఐ సి డి ఎస్ పి డి శాంత్ కుమారి డిపిఎం విజయకుమార్ మెప్మా, పరిశ్రమల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ఇచ్చింది

## ఆంధ్రాలో ఎందుకు అమలు చేయడం లేదు

## పీసీసీ సభ్యులు గోపాలకృష్ణరాజు డిమాండ్



**మలికిపురం, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల్లో చెప్పినట్లుగా హామీని నిలబెట్టుకుందని ఆంధ్రాలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని పీసీసీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణంరాజు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం మలికిపురం మండలం లక్కవరం లో ఆయన మాట్లాడుతూ 2024 లో అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో సూపర్ సిక్స్ కు సంబంధించిన ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం ఇప్పుడు జిల్లా పరిధిలో మాత్రమే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని రాష్ట్ర మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని పి.సి.సి సభ్యులు గోపాలకృష్ణరాజు విమర్శించారు.తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలలో ఎక్కడ నుండి ఎక్కడికి వెళ్లినా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అలాగే ఆంధ్రప్రదేశ్ లో కూడా రాష్ట్రం అంతా ఎక్కడ నుంచి ఎక్కడికి మహిళలు ప్రయాణం చేసిన ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున గోపాలకృష్ణరాజు డిమాండ్ చేస్తున్నారు.

# మలికిపురం భాష్యం స్కూల్లో గ్రాడ్యుషన్ డే వేడుకలు

**మలికిపురం, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



మలికిపురం భాష్యం స్కూల్లో గ్రాడ్యుషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించి విద్యార్థులకు ప్రాథమిక విద్య యొక్క ప్రాధాన్యతను వివరించారు.క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి ఫలితాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.విద్యార్థినీ విద్యార్థులు ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఉన్నత పాఠశాలలో ప్రవేశించే తరుణాన్ని పురస్కరించుకొని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇన్ చార్జి జె. వి.శ్రీనివాస్,ఛామ్స్ ప్రిన్సిపాల్ కె.ప్రియసుధ,ఉపాధ్యయనీ ఉపాద్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్ధనీ విద్యార్థులు పాల్గోన్నారు.



## జన ఔషధీలతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ

**కాకినాడ, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ నిమిత్తం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రం ఆధ్వర్యంలో నడిచే జన ఔషధ (జనరిక్) మందుల దుకాణాలలో విక్రయించే మందులు ఎంతగానో ఉప పడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జన ఔషధ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జనరిక్ ప్రయోజనాలను హాజరైన రోగులకు, నర్సింగ్ విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జన ఔషధ మందుల దుకాణాలలో ఉన్న మందులు తక్కువ ఖర్చుతోనే లభిస్తాయన్నారు. కేంద్రం ఆరోగ్య రంగంలో ఖర్చు తగ్గించడం కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఔషధాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఫార్మసీ డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు కేంద్రం ఒక పథకాన్ని ప్రవేశపెట్టిందని దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ దుకాణం ఏర్పాటుకు కేంద్రం ఐదు లక్షలు ఇస్తుందని ఎస్సీ, ఎస్టీలకు అయితే మరో రెండు లక్షల అదనంగా ఇస్తుందని ఎంపీ చెప్పారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న జనరిక్ మందుల దుకాణం మరింత విస్తరించాలని ఇంకా దానికి కొంత స్థలం కేటాయిస్తే మరో దుకాణం ఏర్పాటు నిమిత్తం తన ఎంపీ ల్యాండ్స్ ద్వారా నిధులను కేటాయిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ ఆసుపత్రిలోని, ప్రైవేట్ వైద్యులు జనరిక్ మందులను రోగులకు రాయాలని సూచించారు. అప్పుడే జనరిక్ మందులు వినియోగం పెరుగుతుందని చెప్పారు. ఇంగ్లీష్ మందుల మాదిరిగానే జనరిక్ మందులు ఒకే రసాయన పదార్థాలు, మోతాదు, రూపం, ఫలితాలు ఒకేలా పనిచేస్తాయని పద్మశ్రీ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె నరసింహ నాయక్, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్ లావణ్య కుమారిలు జనరిక్ ఔషధ మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు ఎంపీఆర్ విఠల్, శ్రీనివాసన్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్ సంధ్యారాణి, సిఎస్ఆర్ఎంఓ ఎన్ రాజకుమారి, ఏఆర్ఎమ్ఓ యండమూరి లావణ్య, జనరిక్ దుకాణ నిర్వాహకుడు నాగిరెడ్డి సూరిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనరిక్ మందుల వినియోగాన్ని సూచించే బ్రోచర్లను ఆవిష్కరించారు.

## ఆదర్శ ఉద్యోగి వరహాలబాబుకి సన్మానం



**అమలాపురం, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం ఆర్టీసి డిపోలో ఓ.పి.ఆర్.యస్ సూపర్వైజరుగా పని చేయుచూ ఎల్ఓగా కోనసీమ జిల్లాకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్. వరహాల బాబు ఇటీవల ఆర్.టి.ఓ అధికారుల మన్నలను పొందుతూ వారి సంపూర్ణ సహాయ సహకారాలతో స్వల్పకాలంలో 45-నూతన బస్సులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయించారు. సకాలంలో స్పెషల్ సర్వీసులకు బస్సులని అందించుటలో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకుగాను వరహాలబాబు ప్రతిభను గుర్తించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/జోన్-2/ విజయవాడ వారు ప్రశంసాపత్రంతో పాటు, రూ.500 నగదు అవార్డు అందజేశారు. ఈ సందర్బంగా శుక్రవారం కోనసీమ జిల్లా ప్రజా రవాణాధికారి ఎం. శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు గ్రహీత వరహాలబాబుని సన్మానించారు. ఈ సందర్భంగా అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి ఆదర్శ ఉద్యోగి వరహాల బాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ ప్రతిమా కుమారి, డీపీటిఓ కార్యాలయం సిబ్బంది, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శం దళిత చైతన్య వేదిక సేవా కార్యక్రమాలు

### రాజోలు వైస్ ఎంపీపీ శ్యాంబాబు

**రాజోలు మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దళిత చైతన్య వేదిక చేస్తున్న సేవా కార్యక్రమాలు అత్యంత అద్వితీయమైనవని రాజోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొలుమూరి శ్యాంబాబు అన్నారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలంలోని పొన్నమండ జిల్లా పరిషత్ ప్రభుత్వ హైస్కూల్లో శుక్రవారం దళిత చైతన్య వేదిక నిర్వహించిన పే బ్యాక్ టు ద సొసైటీ ప్రోగ్రాంలో భాగంగా పదోవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమాగ్రీని అందించారు. పొన్నమండ ప్రభుత్వ హైస్కూల్ ప్రాధానోపాధ్యాయులు ఎ రోహిణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం 69 మంది పదోవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, షార్ప్నర్స్, ఎరైజర్స్, పెన్సిల్స్, స్కేళ్ళు మొదలగు పరీక్షా సమాగ్రీని పంపిణీ చేశారు. దళిత చైతన్య వేదిక ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పే బ్యాక్ టు ద సొసైటీ ప్రోగ్రాంలకు సహకరిస్తున్న మిత్రులందరికీ ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలియచేసారు. అనంతరం స్కూల్ ప్రాధానోపాధ్యాయులు ఎ రోహిణి మేడమ్ ను దళిత చైతన్య వేదిక నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొన్నమండ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కుసుమ రాజుకుమార్, రిటైర్డ్ ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ, దళిత చైతన్య వేదిక నాయకులు బొడ్డపల్లి పుల్లయ్య, మందపాటి మధు, మట్టా సురేష్ మెడబల శ్యాం శేఖర్, బత్తుల రాజేష్, దాకే సురేష్, మట్టా ఏడుకొండలు, స్టాఫ్ సెక్రెటరీ ఏ కాశి విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు డాక్టర్ తాడి సత్యనారాయణ, జీవి సత్యప్రసాద్, ఆర్ దీన రత్నమ్మ, ఎన్ వీవీ సత్యనారాయణ, కె శ్రీనివాసరావు, బి సత్యవరప్రసాద్, కె లక్ష్మీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సహనానికి శాంతికి సాధికారతకు మహిళలు స్ఫూర్తి

### పట్టణంలో 25 మంది మహిళా మూర్తులకు సత్కారం.



**భీమవరం, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సహనానికి శాంతికి సాధికారతకు మహిళలు స్ఫూర్తి అని, ప్రపంచంలో సగభాగానికి పైగా మహిళలే ఉన్నారని, ఎన్నోరంగాల్లో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి పులపర్తి సత్యవేణి అన్నారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో కోపా కళ్యాణ మండపంలో ఇన్నర్ వీల్ క్లబ్ సహకారంతో భీమవరం పట్టణంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 25 మంది మహిళా మూర్తులను సత్యవేణి చేతుల మీదుగా వారిని సత్కరించారు. ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నదని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు గంధం రమాదేవి, సభ్యులు అరేటీ రాణి, గంధం శ్రీదేవి, చీడే అమ్మాజీ జ్యోతి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీప్ మేనేజర్ నిర్మల జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ మహిళలు తమ శక్తిని తెలుసుకోవాలని, ప్రస్తుత ప్రపంచంలో తామేంటో నిరూపించాలని, మహిళలు రంగాల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మహిళ సాధికారత ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ నిర్వహించి మాట్లాడారు. పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలలో ఉత్తమ సేవలు అందిస్తున్న 25 మంది మహిళలను సత్కరించామని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు సమంతపూడి మణి, ఎస్ జయశ్రీ, సూరిశెట్టి కల్పన, శ్రీకరి, ఎండి షాహనాజ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే,పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం

# సంతృప్తిగా ఉండాలి.

### - కలెక్టర్ పి ప్రశాంతి.

**కోరుకొండ, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు పరిష్కార విధానంలో కచ్చితంగా మార్గదర్శకాలు పాటించలని, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసిన పరిష్కార రికార్డులు భద్రపరచాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. శుక్రవారం కోరుకొండ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, కలెక్టర్ అర్జీలు పరిష్కార విధానం పై రెవెన్యూ సర్వేర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ చేపట్టడంతో అర్జీలు పరిష్కారంలో జవాబుదారీతనం ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు, వాటిని పరిశీలించి లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తంచేసేలా పరిష్కారం దిశగా తీసుకున్న చర్యలకు చెందిన పత్రాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. రీ సర్వే సమయంలో ఏటువంటి అంశాలని పరిష్కార విధానాన్ని అడుగగా భూమి కొలతల్లో వత్యాసాలు, జాయింట్ ఎల్పికోరిలేషన్, 22ఏ, దిద్దుబాటుకు సంబంధించిన ఇనాం ల్యాండ్ తదితర వాటికీ సంబంధించి అర్జీలు పరిష్కారం చెయ్యాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించి 75 రోజుల్లో పరిష్కారం దిశగా తీసుకున్న చర్యలను రికార్డులు అందచేయాలని కలక్టర్ఆదేశించారు. జవాబుదారీతనం, పారదర్శక విధానంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికద్వారా వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలక్టర్ ప్రశాంతి అన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా రీ సర్వేకి చెందిన 924 అర్జీలను కోరుకొండ మండలంలో పరిష్కారం చేసినట్లు, వాటికీ అనుసంధానంగా రికార్డులు అందచేయాల న్నారు. ప్రజలు అర్జీలు పరిష్కారం కోసం సంతృప్తి స్థాయిని పరిగణలోనికి తీసుకోవడం జరుగుతోందన్నారు. అర్జీలు పరిష్కారం చేసినా రీ ఓపెన్ అవుతున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, తహసిల్దార్ సుస్వాగతం, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

## ఛీ కొట్టినా ప్రతిపక్ష హెూదా అడుగుతుంటే జనం నవ్వుతున్నారు

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకే పరిమితం చేసినప్పటికీ వైకాపా వారు ప్రతిపక్ష హెూదా అడుగుతుంటే జనం చూసి నవ్వుకుంటున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మాజీ సీఎం జగన్ నుంచి రాజమండ్రి పారాచ్యూట్ లీడర్, మాజీ ఎంపీ మార్గాని భరత్ వరకు ఇదేతంతని విమర్శించారు. ప్రతిపక్ష వైసీపీ నాయకులు ప్రజా సమస్యల పట్ల, అభివృద్ధి పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ జగన్ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలకు రాకపోవడం దురదృష్టకరమన్నారు. చట్ట సభలంటే గౌరవం, బాధ్యత లేని జగన్కు ప్రతిపక్ష హెూదా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా ప్రతిపక్ష హెూదా అంటూ గగ్గోలు పెడుతున్న జగన్ వింతవైఖరి చూసి జనం నవ్వుకుంటున్నారని అన్నారు. మాజీ ఎంపీ, పారాచ్యూట్ లీడర్ భరత్ అయితే ప్రెస్ మీట్లు పెట్టడం, లేదంటే రీల్స్ చేసుకోవడమే సరిపోతోందని విమర్శించారు. ప్రతిపక్షానికి బాధ్యత, విలువ ఉంటుందని కాని వైసీపీ నాయకులు మాత్రం అలా ఉండరని అన్నారు. తాము ప్రతిపక్షంలో ఉండగా ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వానికి వాటిని ఎత్తి చూపేవారమని గుర్తు చేశారు. తమ కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అయిందని, కాని ప్రతిపక్ష పారాచ్యూట్ లీడర్ భరత్ ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఏదేదో అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తనకు సిటీలోని 42 వార్డుల్లో ఏ సందులో ఏసమస్య ఉందో పేర్లతో సహా చెప్పగలనని పారాచ్యూట్ లీడర్ అలా చెప్పగలడా అని నిలదీశారు. వైసీపీ నిర్లక్ష్యం వల్ల ఐదేళ్ళుగా నష్టపోయిన రాజమండ్రి సిటీకి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పార్కులు, స్టేడియం అభివృద్ధి చేస్తున్నామని, వివిల్ పురం లారీ స్టాండ్ వద్ద స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే వైసిపి నేతలు ఓర్వలేనితనంతో తనను విమర్శిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాసుపత్రిని చక్కదిద్దేందుతున్నామని, ప్రత్యేక అధికారిని నియమించామని, గత ఐదేళ్లుగా వాళ్ళు ఆపని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్లపై ఉక్కుపాదం మోపామని, మహిళా కళాశాలలో సమావేశాలు నిర్వహించి మహిళా రక్షక్ ఏర్పాటు చేశామని చెప్పారు. తన తండ్రికి చెప్పు చూపించినా భరత్ తండ్రి ఎదురైతే నమస్కారం పెడుతుంటానని అది తన సంస్కారం అన్నారు. పేపరుమిల్లు పరంపర కార్మికులకు ఉద్యోగాలు వేయించి రూ. కోట్లు పంచుకున్నారని, కాదని చెప్పే ధైర్యం మాజీ ఎంపీకి ఎందుకు లేదని నిలదీశారు. మీడియా సమావేశాలు పెట్టి పసలేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నగరం నడిబొడ్డున ఉన్న గౌతమీ సూపర్ బజారుకు చెందిన రూ.5 కోట్ల స్థలాన్ని కాపాడామని చెప్పారు. 11 ఏళ్ళ లీజును అక్రమంగా 33 ఏళ్ళ లీజుకు ఎలా ఇచ్చారని, వారు కోర్టుకు వెళ్ళినా నిర్మాణాలు జరగకుండా ఆపగలిగామని స్పష్టం చేశారు. పారాచ్యూట్ లీడర్నకు తనపై అక్కసు తప్ప ప్రజలపై ఎలాంటి ప్రేమ బాధ్యత ఉండదని అన్నారు. స్థానిక 9వ వార్డులోని పందిరి మహదేవుడు సత్రం స్థలం శుభ్రం చేయడానికి తమ బంధువులు రూ.2 లక్షలు ఖర్చు చేశారని, అక్కడ ఫంక్షన్ అయిపోగానే దానిని సత్రం అధికారులకు అప్పగించారని, దానిని కూడా తప్పుపట్టి తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. పుష్కరాలు ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరామని, ముందుగానే అభివృద్ధి పనులు చేపడతారని తెలిపారు. 3 మద్యం షాపులు మాజీ ఎంపీ భరత్ పక్కన ఉండే వ్యక్తికే లాటరీలో వచ్చాయని అయినా అందులో ఏదో జరిగి పోతున్నట్లు గగ్గోలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. దీనిపై జనసేన సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ భరత్ కూడా ఉండే మేకా అనే అతనికి మద్యం షాపులు వచ్చాయని, అందులో లాభాలు లేవు, నష్టపోతున్నామని మద్యం వ్యాపారులు చెబుతుంటే ఇంకా ఎమ్మెల్యేకు ముడుపులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు బిజేపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, టిడిపి నాయకులు కాశి నవీన్ కుమార్, నరేంద్ర, రెడ్డి మణేశ్వరరావు, మజ్జి రాంబాబు, యిన్నమూరి దీపు, ద్వారా పార్వతి సుందరి, శెట్టి జగదీష్, నల్లం శ్రీను, బుడ్డిగ రవి, గుత్తుల సత్యనారాయణ, జనసేన నాయకులు విన్నా వాసు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు నరసన్న మాన్యం భూముల సమస్య పరిష్కరించండి.

### - కలెక్టర్కు రైతుల వినతి.



**కోరుకొండ, మార్చి 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి మాన్యం భూములకు శాశ్వత పరిష్కారం చూపి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కలెక్టర్ ప్రశాంతికి విన్నవించుకున్నారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో రి సర్వే సమస్యల పరిష్కారం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రైతులు కలెక్టర్ ని కలిసి నరసన్న మాన్యం భూములతో పాటు 22 (ఏ) జాబితా నుంచి విముక్తి అయిన భూములకు రిజిస్ట్రేషన్ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని, త్వరలోనే పరిష్కారం అయ్యేలా చూస్తానని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణ నాయక్, తాసిల్దార్ సుస్వాగతం, రైతులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల దుకాణంపై విజిలెన్స్. రెవెన్యూ శాఖ తనిఖీలు



**ఏలూరు, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు పట్టణ%శీ%లో విజిలెన్సు, పౌర సరఫరాలు మరియు రెవిన్యూ అధికారులు సంయుక్తంగా ఏలూరు పట్టణం, ఎం ఆర్ సి కాలనీ నందు ఉన్న పౌర సరఫరాల దుకాణం నెంబర్ 0581038 నందు తనిఖీ చేయగా సదరు షాపు నందు నిత్యావసర వస్తువులైన బియ్యం, పంచదార మరియు కంది పప్పు వంటి సరుకులు నందు వ్యత్యాసాలు గుర్తించి సదరు డీలర్ పైన మరియు ఆమె భర్త పైన నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం వారిపై కేసు నమోదు చేసారు . ఈ తనిఖీల నందు విజిలెన్సు తహసిల్దార్ బి . కన్యాకుమారి, విజిలెన్సు ఏవో జి . మీరయ్య, విజిలెన్సు ఎస్పై కె.సీతారాము, ఆర్ ఐ జె . శ్రీను నాయక్ మరియు రెవిన్యూ అధికారులు పాల్గున్నారు.

## మెగా డి.ఎస్.సి -2025కు

# ఉచిత ఆన్లైన్ కోచింగ్

**ఏలూరు, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, బి.సి. సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా డి.ఎస్.సి -2025 పరీక్షలకు టెట్ లో అర్హత సాధించిన బి. సి, మరియు ఇ.డబ్ల్యూ.ఎస్ (ఇ.బి.సి) అభ్యర్థులకు ఆన్లైన్ లో ఉచిత శిక్షణ కొరకు ఈనెల 10వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా బి.సి. సంక్షేమం, సాధికారిత అధికారి ఆర్.వి. నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వారి యొక్క 10 వ తరగతి, ఇంటర్, డిగ్రీ, టిటిసి, కుల, ఆదాయ నివాస ధృవ పత్రములు, ఆధర్ కార్డ్, 2- పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ మరియు టెట్ లో అర్హత సాదించిన మార్కుల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకొనవలెను. పూర్తి చేసిన దరఖాస్తులను అభ్యర్థులు పోస్ట్ ద్వారా గాని లేదా స్వయముగా జిల్లా బి.సి. సంక్షేమం మరియు సాదికారిత అధికారి, కలెక్టరేట్ కాంపౌండ్, ఏలూరు వారి కార్యాలయములో గడువులోగా సమర్పించాలన్నారు. వివరములకు ఫోన్: 8686180018 ద్వారా సంప్రదించవచ్చున్నారు.

## రామానాయుడు విశ్రాంతి తీసుకునేలా

# రూలింగ్ ఇవ్వండి!

### శాసనసభలో, వెలుపల రామానాయుడుపై లోకేష్ ఆప్యాయత



**పాలకొల్లు, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు కేవలం పనిపైనే కాకుండా కాస్త ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని ఇరిగేషన్ మంత్రి లోకేష్ సలహా ఇచ్చారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నిమ్మల జ్వరంతో బాధపడుతున్న విషయాన్ని లోకేష్ ప్రస్తావిస్తూ... రామానాయుడు విశ్రాంతి తీసుకునేలా రూలింగ్ ఇవ్వాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కోరడంతో శాసనసభలో నవ్వుల పువ్వులు విరిశాయి. విశ్రాంతి తీసుకుంటారా లేక సభ నుంచి సస్పెండ్ చేయించమంటారా అంటూ లోకేష్ చమత్కరించారు. ఆ తర్వాత అసెంబ్లీ లాబీల్లో మంత్రి రామానాయుడు ఎదురుపడినపుడు ఆయన ఆరోగ్యంపై లోకేష్ వాకబు చేస్తూ... ఒక చేతికి సెలైన్ ఇంజెక్షన్ పెట్టుకుని నేడు మరో చేతిలో కాగితాలు పట్టుకుని తిరుగుతూనే ఉంటే ఆరోగ్యం ఏం కావాలని ఆప్యాయంగా ప్రశ్నించారు. నిన్నటి మీద ఈరోజు ఆరోగ్యం బాగానే ఉంది, అందుకే వచ్చానన్న రామానాయుడు సమాధానమిచ్చారు. మాట వినకుంటే నా యాపిల్ వాచ్ ని మీ చేతికి పెట్టి నిద్రను మానిటర్ చేస్తానని లోకేష్ చెప్పడంతో ఈరోజు సభ అయ్యాక మీ మాట ప్రకారమే విశ్రాంతి తీసుకుంటానని రామానాయుడు అన్నారు.

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

# పి-4 సర్వేను విజయవంతంగా నిర్వహించండి

## పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం. - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.






**ఏలూరు, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జిల్లాలో ఈనెల 8నుంచి చేపట్టే పి-4 సర్వేను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో పి-4 సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే, వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేపై ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మండల సచివాలయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి-4 సర్వే నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్(పి-4) సర్వే కు కార్యాచరణ రూపొందించిందన్నారు. జిల్లాలో ఈనెల 8వ తేదీ నుండి గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే నిర్వహించి ఈనెల 16వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. అనంతరం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈరోజు ఇక్కడ అందించిన శిక్షణ కార్యక్రమ వివరాలను ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తమ పరిధిలోని గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు అధనంగా సామాజికంగా, ఆర్ధికంగా ఉన్నతస్థాయిలో ఉన్న కుటుంబాలు తమ సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా పి-4 విధానం ముఖ్య ఉద్యేశమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్ట్ రూపకల్పనకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం కుటుంబాలు అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఏలాంటి ప్రభావం చూపబోదన్నారు. సర్వేద్వారా సేకరించిన డేటా ఆధారంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా సమర్ధవంతమైన ప్రణాళికలు రూపొందించ వచ్చున్నారు. యాప్ లో పొందుపర్చిన 27 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించాల్సి వుంటుందన్నారు. ఆయా కుటుంబాలకు ఏమైనా అపోహలు ఉంటే వాటిని తొలగించి సర్వేను ఈనెల 16వ తేదీ నాటికి విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఇ సర్వేను రానున్న 24 గంటల్లో ముగింపుచేయాలన్నారు. ఇప్పటికే 84 శాతం పూర్తిచేశారని, మిగిలిన దానిని వెంటనే పూర్తి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ కు సంబంధించిన వివరాలను వెంటనే సేకరించాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలో నిర్ధేశించిన పలు అంశాల్లో ఉత్తమ ప్రగతి కనబర్చిన ఎంపిడివోలను ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, సిపివో వాసుదేవరావు పి-4 సర్వే నిర్వహణ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు ఉద్యాన శాఖ డిడి ఎస్. రామ్మోహన్, డిసివో శ్రీనివాస్, డిఎస్ఓ వై. ప్రతాప్ రెడ్డి, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో ఉత్సాహపూరిత వాతావరణంలో 2 కె మారథాన్

## కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెసి పి. ధాత్రిరెడ్డి

**ఏలూరు, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, బాలికల హక్కులను రక్షించే లక్ష్యంగా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటు న్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఏలూరులో నిర్వహించిన 2 కె మారథాన్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జెండాఊపి ప్రారంభించారు. ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియం నుంచి పాత బస్టాండ్ వరకు ఉత్సాహపూరిత వాతావరణంలో సాగిన 2 కె మారథాన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డి ఎస్ పి శ్రావణ కుమార్, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు, ఐసిడిఎస్ పిడి పి. శారద, డిసిపివో డా. సూర్యచక్రవేణి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, డిఇఓ వెంకటలక్ష్మమ్మలతో పాటు పెద్దఎత్తున వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు, మహిళలు,బాల బాలికలు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే ఈరోజు 2కె మారథాన్ నిర్వహించుకున్నా మన్నారు. ఈనెల 8వ తేదీన సర్. సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అందరికీ హక్కులు,సమానత్వం, మహిళా సాధికారాత పై చైతన్య పరచడం ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరూ మహిళా అభివృద్ధికి పూర్తిసహకారం అందించాలన్నారు. ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల విజయాలు గుర్తించి వారిని సత్కరించడం జరుగుతుందన్నారు.



# ఆశ్రం మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ లైవ్ సర్జికల్, కెడెరిక్ హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్

**ఏలూరు, మార్చి 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అల్లూరి సీతారామరాజు ఎకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఏలూరు రజతోత్సవ వేడుకల్లో భాగంగా 7-03-2025 నుండి 09-03-2025 తేదీల్లో ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ లైవ్ సర్జికల్ మరియు కెడెరిక్ హ్యాండ్ఆన్ వర్క్ షాప్ నిర్వహించనున్నారు. ఈ వర్క్షాప్ ఏవో ఐ ఏపీ మరియు ఏవో ఐ గోదావరి ఆధ్వర్యంలో ఈ.ఎన్.టి ఆశ్రమ్ మెడికల్ కాలేజి విభాగము ద్వారా నిర్వహించబడుతుందని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒరిస్సా, కర్నాటక %డ% తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 80 నుండి 100 మంది డాక్టర్లు ఈ వర్క్ షాప్కు హాజరవుతున్నారని తెలియచేసారు. ఈ వర్క్షాప్ నకు అతిధిగా డాక్టర్ . సి. హెచ్. పకీర్ దాస్ , మాజీ ప్రొఫెసర్ హెచ్ ఓ డి ఆఫ్ ఈ ఎన్ టి , ఆశ్రమ్స్ , డా.కె. మేఘనాధ్ , ఛీఫ్ ఆపరేటింగ్ గెస్ట్ ప్యాకల్టీ %డ% వర్క్ షాప్ కోర్స్ డైరెక్టర్, డా. దీపక్ హల్దీపూర్ , ఛీఫ్ ఎండోస్కోపిక్ స్కల్ బేస్ %డ% సైనస్ సర్జరీ నిపుణులచే రాబోయే వర్ధమాన ఈ.యన్.టి సర్జన్లకు మార్గనిర్దేశం చేయడానికి మరియు జ్ఞానాన్ని అందించడానికి ఆంధ్రప్రదేశ్ నుండి చాలా మంది ప్రముఖ ఈ.యన్.టి సర్జన్లు ఈ వర్క్ షాప్కు హాజరవుతున్నారని ఈ.యస్.టి డిపార్ట్మెంట్ హె.చ్.ఓడి. డా.డి. మోహంతీ తెలియజేయటం జరిగింది. దీనిలో భాగంగా ఎండో నాసల్ లైవ్ సర్జరీలు, ముక్కు మరి యు పారా నాసల్ సైనస్లకు సంబంధించిన వివిధ అంశాలపై ఉపన్యాసాలు నిర్వహించడంతో పాటు ఆశ్రం హాస్పిటల్స్ యొక్క గెస్ట్ ఫ్యాకల్టీచే కెడెవర్ పై హ్యాండ్ఆన్ ట్రైనింగ్తో పాటు రాబోయే వర్ధమాన ఈ. యన్.టి సర్జన్లకు వారి శస్త్రచికిత్స నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ వర్క్షాప్ పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉపన్యాసాల ద్వారా నేర్చుకోవటానికి, జ్ఞానాన్ని పొందడానికి మరియు వారికి రాబోయే పరీక్షలకు సహాయపడుతుంది. పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ప్రశ్నాపత్రం విభాగం ఉంటుంది. డెలిగేట్లకు సందేహాలు నివృత్తి చేయడానికి మరియు వారి జ్ఞానాన్ని మెరుగుపరచడానికి వారి మధ్య ఇంటరాక్టివ్ సెషన్లు ఉంటాయని తెలియజేశారు. ఆశ్రం మెడికల్ కాలేజి ఈ.యన్.టి విభాగం ద్వారా వినికిడి లోపం, గొంతులో కాయలు, ముక్కు దూలం, సంబంధించిన చెవి, ముక్కు సమస్యలకు ఉచితముగా డా. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేయబడును అని కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సి.ఇ.ఓ. డా. హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ. యన్.టి డిపార్ట్మెంట్ హె.చ్.ఓడి. డా. డి. మోహంతీ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ద్వారా అత్యున్నతమైన ప్రమాణాలతో వైద్యుల్ని తయారుచేయాలనే లక్ష్యంతో సాంకేతికత పరంగాను, వైద్య పరంగాను ఉత్తమ చికిత్సలను అందించాలనే ఉద్దేశంతో ఈ లైవ్ వర్క్ పను ఆర్గనైజ్ చేయటం జరిగిందని తెలిపారు. ఇలా ప్రతి విభాగంలో వర్క్షాప్లను నిర్వహించటం ద్వారా నాణ్యమైన వైద్యసేవలు సగటు ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకు దోహదం చేస్తాయని ఆశ్రం సి.ఇ.ఓ. డాక్టర్ . హనుమంతరావు తెలియజేశారు.



# నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతూ...

**'మహిళల శక్తి సామర్థ్యాలు సమాజానికి సంపూర్ణంగా ఉపయోగపడితేనే అభివృద్ధి సాధ్యం' అనే భావనను చాలామంది ప్రముఖులు వ్యక్తీకరిస్తుంటారు. ఈ అభిప్రాయం మంచి ఉద్దేశంతో చేసిందే కావచ్చు గానీ... మహిళల శక్తి సామర్థ్యాలు సంపూర్ణంగా సమాజానికి ఉపయోగపడటం లేదనే అర్థం స్ఫురిస్తుంది.**



అనాదిగా మహిళలు తమ సంపూర్ణ శక్తి సామర్థ్యాలను తమ కుటుంబానికి, తద్వారా సమాజానికి అందిస్తూనే ఉన్నారు. కాకపోతే, వారు చేసే సేవ లను కొలిచే కొలమానం ఉండదు. వారి సేవలు అనేక రూపాల్లో కారు చౌకగా దోపిడీకి గురవుతున్నాయి. ఉదాహరణకు చట్టాలు ఉన్నప్పటికీ వ్యవసాయ రంగంలో పురుష కూలీకి లభించే వేతనం మహిళా కూలీకి దక్కదు.

మహిళల శక్తి సామర్థ్యాలను అన్ని రంగాలలో సమాన ప్రాతినిధ్యంలో ఉపయోగించుకోగలిగితేనే సమాజం మరింత అభివృద్ధి చెందగలుగుతుందన్నది ఓ కఠోర వాస్తవం. తదనుగుణమైన కార్యాచరణకు పూనుకోవాల్సింది ప్రభుత్వాలే. 2047 నాటికి 'వికసిత్ భారత్' కావాలని కలవరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం నెరవేరడం అన్ని రంగాలలో మహిళలను వినియోగించుకోవడం మీదనే ఆధారపడి ఉంది.

భారతదేశంలో, ఆ మాటకొస్తే ప్రపంచంలోని అనేక దేశాలలో శతాబ్దాలపాటు కొనసాగిన సాంఘిక దురాచారాలు, కట్టుబాట్లు మహిళల మనో వికాసాన్ని, ఆరోగ్యాన్ని, అభివృద్ధిని దెబ్బ తీశాయి. రాజ్యాంగంలోని 14, 15 అధికరణలు పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించి నప్పటికీ ఆచరణలో ఆమడ దూరంలోనే ఉన్నాయి. సామాజిక, రాజకీయ కారణాల వల్ల కొన్ని చట్టాల్ని అమలు చేయలేక ప్రభుత్వాలు నిస్సహాయంగా ఉండి పోతున్నాయి.

అయితే, సానుకూల పరిస్థితులు క్రమేపీ నెల కొంటున్నాయి. ప్రపంచీకరణ మొదలై ప్రైవేటు రంగం ఆధిపత్యం, టెక్నాలజీ వినియోగం పెరిగిన నేపథ్యంలో పలు రంగాల్లో మహిళలు అగ్రభాగాన రాణిస్తున్నారు. ఉదాహరణకు చంద్రయాన్%-%3 ప్రాజెక్టులో వంద మందికిపైగా మహిళా శాస్త్రవేత్తలు పని చేశారు.

2018లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మహిళా శాస్త్రవేత్తల పథకం మంచి ఫలితాలు అందిస్తోంది. దాదాపు 2,000 మంది మహిళా శాస్త్ర వేత్తలు చేసే పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేస్తోంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెంచడానికి కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం (డీఎస్టీ) చేస్తున్న కృషి కారణంగా, 2000%-% 01లో జరిగిన పరిశోధనలలో 13 శాతంగా ఉన్న మహిళల వాటా, ప్రస్తుతం 30 శాతం దాటింది.

దాంతోపాటు, మహిళల ఆరోగ్యం, భద్రత లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. 'నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో' వివరాల ప్రకారం, దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న నేరాలు ఏటా 8% మేర పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మహిళల భద్రత విషయంలో అత్యంత ప్రమాదకర దేశాల జాబితాలో భారతదేశం 5వ స్థానంలో నిలవడం సిగ్గుచేటు. మన దేశంలో పర్యటించే విదేశీ మహిళా టూరిస్టులకు ఆ యా దేశాలు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. ఇది దేశ పర్యాటక రంగం అభివృద్ధికి అవరోధం.

### రాజకీయ భాగస్వామ్యం పెరగాలి!

మహిళల శక్తి సామర్థ్యాలు మిగతా రంగాలలో కంటే రాజకీయ రంగంలో అతి తక్కువ స్థాయిలో వినియోగం అవుతున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత ఢిల్లీకి ముఖ్యమంత్రిగా రేఖాగుప్తాను ఎంపిక చేసిన బీజేపీ... మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నట్టు ప్రకటించుకొంది.

అందుకు వారిని అభినందించాల్సిందే! కానీ, ఇది ఒక పార్శ్వం మాత్రమే. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఎంపికైన మహిళలు కేవలం ఐదుగురే. లోక్‌సభలో సైతం మహిళల ప్రాతినిధ్యం గరిష్ఠంగా 15 శాతం మించడం లేదు. 17వ లోక్‌సభలో మహిళా సభ్యుల శాతం 14.4 శాతం కాగా, ప్రస్తుత 18వ లోక్‌సభలో అది 13.6 శాతానికి తగ్గడం గమనార్హం!

లోక్‌సభ, శాసనసభలలో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు రిజర్వ్ చేయడానికి ఉద్దేశించిన బిల్లు 1996లో హెచ్.డి.దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రవేశ పెట్టినపుడు ఈ రచయిత కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో కలిసిరాని రాజకీయ పార్టీల వైఖరి కారణంగా ఈ బిల్లు పలు పర్యాయాలు వాయిదాలు పడుతూ ఎట్టకేలకు 27 సంవత్సరాల తర్వాత మోదీ చొరవతో 2023లో పార్లమెంట్ ఆమోదం పొంది చట్టంగా రూపొందింది.

అయితే జనగణన, డీలిమిటేషన్ వంటి ప్రక్రియలను దాటాలి కనుక 2029 నుంచి మాత్రమే ఈ చట్టం అమలులోకి రాగలదు. కానీ చట్టం అమలయ్యే వరకు వేచి చూడకుండా, పార్టీల పరంగా 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు ఇవ్వొచ్చు కదా? అని ప్రశ్నించుకొంటే అందుకు జవాబు దొరకదు.

అనేక దేశాలలో మహిళలకు లభించిన హక్కులు, స్వేచ్ఛ, ఇతర సామాజికపరమైన భద్రతలన్నీ ఉద్యమాలు, పోరాటాల కారణంగానే లభించాయి. మహిళల భాగస్వామ్యం పెరిగితే దేశ రాజకీయాల స్వరూపం మారుతుంది.

బ్రిటన్‌కు చెందిన 'వరల్డ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ ఎకనమిక్స్ రీసెర్చ్'... మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాలలో ఆర్థికాభివృద్ధి ఎక్కువగా ఉందనీ, అక్కడి ప్రజలు సైతం తమ ప్రజాప్రతినిధి పనితీరు పట్ల ఎక్కువ సంతృప్తికరంగా ఉన్నారనీ వెల్లడించింది.

'ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం' అంటూ మాటల్లో మాత్రమే మహిళలను అందలం ఎక్కించడం కాకుండా, రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో వారికి సముచిత ప్రాతినిధ్యం అందించాలి. అప్పుడే సమాజం అభివృద్ధి పథంలో వడిగా ముందుకు సాగుతుంది.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం మార్చి 8, శనివారం 2025


# 37 ఏళ్ల నాటి ఫీట్‌ను భారత్ రిపీట్ చేస్తుందా?

**ఐసీసీ టోర్నీ తుది పోరుల్లో భారత్ చివరిసారిగా న్యూజిలాండ్‌పై 37 ఏళ్ల కిందట విజయం సాధించింది. ఆ తర్వాత మూడుసార్లు కివీస్‌దే పైచేయి. ఇప్పుడు మరోసారి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తుది పోరులో ఇరు జట్లూ తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. ఈసారి మాత్రం న్యూజిలాండ్‌ను ఓడించి తీరాలని భారత అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. గతంలో భారత్-కివీస్ ఎప్పుడు తలపడ్డాయంటే..?**



1988 షార్జా కప్ ఫైనల్‌లో భారత్-న్యూజిలాండ్ తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా విజయం సాధించింది. మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలిపించాడు. ఐసీసీ టోర్నీ ఫైనల్స్‌లో కివీస్‌పై భారత్‌కిదే ఏకైక గెలుపు కావడం గమనార్హం.

2000లో భారత్ - కివీస్ జట్ల మధ్య ఛాంపియన్స్ ట్రోఫీ (అప్పుడు నాకౌట్ టోర్నీ) ఫైనల్ జరిగింది. అందులో న్యూజిలాండ్ గెలిచి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. గంగూలీ, సచిన్ రాణించినా.. లక్ష్య ఛేదనలో ప్రత్యర్థిని అడ్డుకోలేకపోవడంతో ఓటమి తప్పలేదు.

2005 ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో భారత్‌ను కివీస్ ఓడించింది. ఈ రెండు జట్లే కాకుండా మూడో టీమ్‌గా జింబాబ్వే ఆడటం గమనార్హం.

ఐసీసీ టెస్టు ఛాంపియన్‌షిప్ 2021 సీజన్ ఫైనల్‌కు భారత్, న్యూజిలాండ్ చేరిన సంగతి తెలిసిందే. ఇక్కడా టీమ్‌ఇండియాకు ఓటమి తప్పలేదు. తొలిసారి జరిగిన ఈ డబ్ల్యూటీసీ ఫైనల్‌లో గెలిచిన కివీస్ 'టెస్టు' గదను సొంతం చేసుకుంది.

ఐసీసీ టోర్నీల ఫైనల్స్‌లో కివీస్ 3-1 ఆధిక్యంతో కొనసాగుతోంది. ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ స్టేజ్‌లో న్యూజిలాండ్‌ను భారత్ చిత్తు చేసిన సంగతి తెలిసిందే. మరోసారి టీమ్‌ఇండియా నుంచి అటువంటి ప్రదర్శనే పునరావృతం కావాలి.

# ఓపెనింగ్ బాగుండాలి..

## స్పెల్‌లో 3 వికెట్లు తీయాలి: సునీల్ గావస్కర్

**వరుస విజయాలతో దూసుకొచ్చిన భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఢీ కొట్టనుంది. దుబాయ్ వేదికగా ఆదివారం జరగనుంది. తుది జట్టు ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈక్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ మాత్రం తుది జట్టులో ఎలాంటి మార్పులు అవసరం లేదని సూచించారు. గత రెండు మ్యాచుల్లో బరిలోకి దిగినట్లే నలుగురు స్పిన్నర్లతో ఆడాలని పేర్కొన్నాడు. అయితే, కొన్ని అంశాల్లో టీమ్‌ఇండియా మెరుగైతే ఫైనల్‌లో తిరుగుండదని గావస్కర్ వ్యాఖ్యానించారు.**

### 25 ఏళ్ల క్రితం కివీస్‌తో ఫైనల్ పోరు.. ఇప్పుడా పొరపాట్లు చేయకూడదు!



"ఇప్పటివరకు భారత జట్టుకు ఓపెనర్ల నుంచి భారీ ఆరంభం దక్కలేదు. ఫైనల్‌లో చూస్తామని ఆశిస్తున్నా. ఈ విషయంలో టీమ్‌ఇండియా మెరుగవ్వాల్సిన అవసరం ఉంది. ఇక కొత్త బంతితోనూ ఆరంభంలో మరిన్ని వికెట్లు తీయాలి. కనీసం 2 నుంచి 3 వికెట్లు తీస్తే జట్టుకు ప్రయోజనం. అలాగే మిడిల్ ఓవర్లలో ఎక్కువ వికెట్లను తీయడం లేదు. పరుగులను నియంత్రిస్తున్నప్పటికీ వికెట్లు పడగొడితే ప్రత్యర్థిపై మరింత ఒత్తిడి పెరుగుతుంది. ఈ విభాగాల్లో టీమ్‌ఇండియా ఇంప్రూవ్ కావాలి. అప్పుడు ఫైనల్‌లో విజయం సాధించడం సులువుతుంది" అని గావస్కర్ సూచించారు.

### నో ఛేంజెస్..

"భారత్ తుది జట్టులో ఎలాంటి మార్పులు చేయక్కర్లేదు. నలుగురు స్పిన్నర్లతో ఆడాలి. మార్పులు చేయాల్సిన అవసరం ఏముంది? చక్రవర్తి, కుల్‌దీప్ ఉండటంతో బౌలింగ్ ప్రభావవంతంగా మారింది. వారిద్దరిని తుది జట్టులోకి తీసుకోవడం మేనేజ్‌మెంట్ మంచి నిర్ణయం. వికెట్లు తీయడమే కాకుండా.. డాట్ బాల్స్‌ను వేయడం పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అత్యంత కీలకం. వారిద్దరూ ఆ విషయంలో చాలా బెటర్. గ్రూప్ స్టేజ్‌లో ఇప్పటికే కివీస్‌పై భారత స్పిన్నర్లు చక్కని ఆటతీరు ప్రదర్శించారు. దుబాయ్ పిచ్ నుంచి మంచి సహకారం అందుతోంది. అలాంటప్పుడు భారత్ ఫైనల్ %శ×%లో ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగాలి" అని వెల్లడించారు.

# వన్డేలకు ముష్ఫికర్ వీడ్కోలు



ముష్ఫికర్ రహీం

ఢాకా: బంగ్లాదేశ్ వికెట్ కీపర్ ముష్ఫికర్ రహీం వన్డేలకు వీడ్కోలు పలికాడు. తక్షణమే 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి రిటైరవుతున్నట్లు గురువారం 37 ఏళ్ల ముష్ఫికర్ ప్రకటించాడు. ఇంతకుముందే టీ20లకు గుడ్‌బై చెప్పిన ముష్ఫికర్ టెస్టు క్రికెట్లో కొనసాగనున్నాడు. 100 టెస్టులాడిన తొలి బంగ్లా క్రికెటర్‌గా రికార్డు సృష్టించాలని అతను భావిస్తున్నాడు. 2006 ఆగస్టులో వన్డేల్లో అరంగేట్రం చేసిన ముష్ఫికర్ 274 మ్యాచ్‌ల్లో 36.42 సగటుతో 7795 పరుగులు సాధించాడు. అందులో 9 శతకాలు, 49 అర్ధ సెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో బంగ్లా తరఫున తమీమ్ ఇక్బాల్ (8357) తర్వాత అత్యధిక పరుగులు రాబట్టిన రెండో ఆటగాడు ముష్ఫికరే. ఇప్పటి వరకు 94 టెస్టులాడిన ముష్ఫికర్ 37.77 సగటుతో 6007 పరుగులు సాధించాడు. అందులో 11 శతకాలు, 27 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 102 టీ20ల్లో 1500 పరుగులు చేశాడు.

# దుబాయ్ పిచ్ భారత్‌కు బాగా తెలుసు: శాంట్నర్ నోటా అదే మాట

**ఛాంపియన్స్ ట్రోఫీలో తుది పోరుకు భారత్-కివీస్ సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు మైదానంలో పిచ్ తెలిసి ఉండటం కలిసొచ్చే అంశమని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ అభిప్రాయపడ్డాడు. కానీ, తాము తీవ్రంగా ప్రయత్నిస్తామని తెలిపాడు.**



"వారు అన్ని మ్యాచ్‌లూ దుబాయ్‌లోనే ఆడటంతో అక్కడి పిచ్ పరిస్థితి వారికి బాగా తెలుసు. సహజంగా మనమేం చేయాలనేదాన్ని పిచ్ కొద్దిగా నిర్ణయిస్తుంది. లాహోర్‌తో పోలిస్తే అక్కడ బంతి మరింత నెమ్మదిగా కదులుతోంది. అది చిన్న విషయమే. కానీ, దాన్ని కూడా మేం విస్మరించం" అని శాంట్నర్ పేర్కొన్నాడు.

ఇక గ్రూప్ దశలో.. భారత్ చేతిలో 44 పరుగుల తేడాతో ఓటమిపైనా కివీస్ సారథి స్పందించాడు. "మేం నాడు బలమైన జట్టుతో తలపడ్డాం. ఇప్పుడు మరింత మెరుగై వచ్చామని భావిస్తున్నాను. మ్యాచ్‌ల కోసం వివిధ ప్రదేశాలకు ప్రయాణించడం ఈ టోర్నీలో సాధారణమే. మనం ఎదుర్కొనే సవాళ్లలో ఇదీ ఒకటి. పాకిస్థాన్, దుబాయ్‌లో అన్ని ప్రదేశాలకూ వెళ్లామనుకొంటాను. మా కుర్రాళ్లు కూడా దీన్ని టోర్నమెంట్‌లో భాగమనుకుంటారని భావిస్తున్నాను" అని అన్నాడు.

### భారత్‌తో మ్యాచ్‌కు హెన్రీ అనుమానమే..

మరోవైపు, కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్ స్టార్ బౌలర్ మాట్ హెన్రీ ఆడటం అనుమానంగా మారింది. దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీస్‌లో క్లాసన్ క్యాచ్‌ను అందుకునే క్రమంలో అతడి భుజానికి గాయమైంది. అతడు మ్యాచ్‌కు దూరమైతే మాత్రం ఆ జట్టుకు గట్టి ఎదురు దెబ్బే. ఎందుకంటే, ఈ టోర్నమెంట్‌లో అతడే అత్యధిక వికెట్లను సాధించాడు. కెప్టెన్ శాంట్నర్ మాత్రం హెన్రీ విషయంలో ఆశావహంగానే ఉన్నాడు. మూడు రోజుల విశ్రాంతి తర్వాత అతడు మ్యాచ్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు. దీనిపై కివీస్ కోచ్ గ్రే స్టేడ్ మాట్లాడుతూ.. హెన్రీ విషయంలో ఏమీ చెప్పలేమన్నారు. "అతడు కోలుకొని వస్తాడని ఆశిస్తున్నాం. కొన్ని స్కాన్లు కూడా చేయించాం. కానీ, ఈ పరిస్థితుల్లో ఆ విషయాన్ని కచ్చితంగా మేం చెప్పలేకపోతున్నాం" అని పేర్కొన్నాడు.

# రోహిత్ నిర్ణయం కోసం బీసీసీఐ వెయిటింగ్?



ఛాంపియన్స్ ట్రోఫీలో ఆయా జట్లు నిష్క్రమించిన వెంటనే పలువురు క్రికెటర్లు వన్డేలకు వీడ్కోలు ప్రకటిస్తున్నారు. ఆ జాబితాలో స్టీవ్ స్మిత్, ముష్ఫికర్ రహీం ఉన్న సంగతి తెలిసిందే. ఇక ఇంగ్లాండ్ కెప్టెన్‌గా వ్యవహరించిన జోస్ బట్లర్ తన బాధ్యతల నుంచి వైదొలిగాడు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా నుంచి ఎవరు ఉంటారనేది ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే గత టీ20 ప్రపంచకప్ తర్వాత భారత సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా గుడ్‌బై చెప్పేశారు. దీంతో వన్డే ఫార్మాట్‌లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ వీడ్కోలు చెబుతాడని ఇటీవల ఎక్కువగా వార్తలు వస్తున్నాయి. ఫైనల్ తర్వాత నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. సెంట్రల్ కాంట్రాక్ట్‌లను కూడా మరోసారి మార్పులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. "తనలో ఇంకా క్రికెట్ ఆడే సత్తా ఉందని రోహిత్ శర్మ భావిస్తున్నాడు. భవిష్యత్తు ప్రణాళికల గురించి తెలియజేయాలని ఇప్పటికే చెప్పడం జరిగింది. రిటైర్‌మెంట్ తీసుకోవడమే అతడి నిర్ణయం. కానీ, కెప్టెన్సీని కొనసాగించాలనే చర్చా జరుగుతోంది. వచ్చే వన్డే ప్రపంచకప్ కోసం జట్టు సిద్ధం కావాలంటే స్థిరమైన కెప్టెన్ అవసరం ఎంత ముఖ్యమో రోహిత్ స్వయంగా అర్థం చేసుకున్నాడు. మరోవైపు విరాట్ కోహ్లీతో కూడా బోర్డు చర్చించింది. అయితే, అతడి విషయంలో మాత్రం ఇబ్బందేమీ లేదని అనిపిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడనేది బోర్డు వేచిచూస్తోంది. అతడు రిటైర్‌మెంట్ వైపే మొగ్గు చూపిస్తే.. తదుపరి ఏం చర్యలు తీసుకోవాలనేది బోర్డు ఆలోచన చేయనుంది. అదేవిధంగా సెంట్రల్ కాంట్రాక్ట్‌ల విషయంలోనూ చర్యలు తీసుకొనే అవకాశం ఉంది" అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. మూడు ఫార్మాట్లలో నాణ్యమైన క్రికెట్ ఆడే వారికి A గ్రేడ్‌ను బీసీసీఐ కేటాయిస్తుంది. భారత్ టాప్ ప్లేయర్లు టీ20లకు రిటైర్‌మెంట్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వన్డేలనూ వీడితే గ్రేడింగ్‌లో మార్పులు చేయడం ఖాయం.

● **ఆల్ ది బెస్ట్ టీమ్‌ఇండియా..**

# రోహిత్‌ను దగ్గర నుంచి గమనించా: సూర్య



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు టీమ్‌ఇండియా చేరుకుంది. న్యూజిలాండ్‌తో ఆదివారం తలపడనుంది. ఈ క్రమంలో భారత జట్టుకు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపాడు. ట్రోఫీని నెగ్గి స్వదేశానికి చేరుకోవాలని ఆకాంక్షించాడు. అదే సమయంలో రోహిత్ శర్మ 'ఫిట్‌నెస్'పై వస్తున్న విమర్శలను కొట్టిపడేస్తూ కీలక వ్యాఖ్యలు చేశాడు. కాంగ్రెస్ నేత షమా మొహమూద్ చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికే భారత మాజీ క్రికెటర్లు ఘాటుగా స్పందించిన సంగతి తెలిసిందే.

### 25 ఏళ్ల క్రితం కివీస్‌తో ఫైనల్ పోరు.. ఇప్పుడా పొరపాట్లు చేయకూడదు!

"ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ అద్భుతంగా ఆడుతోంది. ఇదే జోష్‌ను కొనసాగిస్తే తప్పకుండా టైటిల్‌ను కొట్టేస్తుంది. జట్టులోని ప్రతిఒక్కరూ అత్యుత్తమ ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నా. టీమ్‌ఇండియా విజేతగా నిలిచి స్వదేశానికి సగర్వంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నా. కెప్టెన్‌గా రోహిత్ శర్మ నాలుగు పెద్ద ఈవెంట్లలో జట్టును ఫైనల్స్‌కు చేర్చాడు. ఇదో గొప్ప విషయం. గత 15-20 ఏళ్ల నుంచి అతడు ఆడుతున్న తీరుతోనే ఇది సాధ్యం. రోహిత్‌ను నేను చాలా దగ్గర నుంచి గమనించా. అంతర్జాతీయ క్రికెటైనా.. ఫ్రాంచైజీ కోసమైనా అతడు కష్టపడే విధానం అద్భుతం. ఫిట్‌నెస్ విషయంలోనూ చాలా శ్రమిస్తాడు. అందుకే అతడు ఉన్నతస్థానంలో ఉన్నాడు. తప్పకుండా ఫైనల్‌లోనూ విజేతగా నిలుపుతాడని ఆశిస్తున్నా" అని సూర్యకుమార్ వెల్లడించాడు.

### ఆపాలి.. వీళ్లిద్దరిని!

ఐసీసీ టోర్నీ నాకౌట్ స్టేజ్‌లో భారత్ - కివీస్ మూడోసారి తలపడుతున్నాయి. 2000లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌తోపాటు 2019 వన్డే ప్రపంచకప్ సెమీ ఫైనల్, ఐసీసీ టెస్టు ఛాంపియన్‌షిప్ 2021 ఫైనల్‌లో ఇరు జట్లూ తలపడ్డాయి.

ఈ మూడు మ్యాచుల్లోనూ భారత్‌కు ఓటమి ఎదురైంది. వాటన్నింటికి ప్రతీకారంగా ఈసారి ఎలాగైనా భారత్ గెలిచి తీరాలని అభిమానులు కోరుకుంటున్నారు. దుబాయ్ వేదికగానే ఫైనల్ జరగనుండటంతో టీమ్‌ఇండియా ఫేవరెట్ అనడంలో సందేహం లేదు. కానీ, కివీస్‌ను ఏమాత్రం తక్కువగా అంచనా వేయకూడదనేది క్రికెట్ విశ్లేషకుల సూచన.

# సినిమాల కోసం ఆషికా వెయిటింగ్

## అందం ఉంది... అలాంటి పాత్ర మళ్లీ ఒకటి పడాల్సిందే!



తెలుగు సినీ పరిశ్రమకు అందాన్ని కొత్తగా పరిచయం చేసిన అతి కొంతమంది కథానాయికలలో ఆషికా రంగనాథ్ ఒకరు. తమలపాకు లాంటి కోమలత్వం, అమాయకత్వంతో కూడిన అందచందాలు ఆమెను ప్రత్యేకమైన కథానాయికగా నిలబెట్టాయి. ఈ కన్నడ బ్యూటీ తన కాలేజ్ చదువు పూర్తి చేసుకున్న వెంటనే, 2016లో ఓ కన్నడ సినిమాతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆమె వెండితెరపై తన అందంతో, అభినయంతో ఆకట్టుకుంటూ ముందుకు సాగుతోంది.ఆషికా రంగనాథ్ తొలి సినిమాతోనే కన్నడ ప్రేక్షకులను మెప్పించి, అక్కడ వరుసగా సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఆమె సౌందర్యానికి, నటనకు అక్కడి ప్రేక్షకులు నీరాజనాలు పట్టారు. ఈ క్రేజ్ కారణంగా ఆమెకు తెలుగు, తమిళ చిత్రసీమల నుంచి కూడా అవకాశాలు రావడం మొదలైంది. అయితే తెలుగులో చేసిన తొలి సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయినప్పటికీ, ఆమెకు గుర్తింపు తెచ్చిన సినిమా "నా సామిరంగ" మాత్రమే.



### తెలుగులో తొలి సక్సెస్

"నా సామిరంగ" చిత్రం తెలుగులో ఆషికా రంగనాథ్‌కు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా ఆమె అందచందాలు మాత్రమే కాక, నటనా ప్రతిభను కూడా నిరూపించుకునే అవకాశం ఇచ్చింది. సినిమాపై భారీ అంచనాలు లేకపోయినా, విడుదల తర్వాత మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా యువతలో ఈ భామకి అభిమానుల సంఖ్య పెరిగింది. గతంలో తమ ఫేవరెట్ హీరోయిన్స్‌ను మెచ్చుకున్న తెలుగు కుర్రాళ్లు, ఇప్పుడు ఆషికాకి కూడా ఫిదా అయిపోయారు."నా సామిరంగ" విజయంతో ఈ కన్నడ బ్యూటీ టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు దక్కించుకుంటుందని అనుకున్నారు. కానీ ఆషికా రేసులో అందరి కంటే ముందుకు వెళ్లలేకపోయింది. సినిమా విజయం తర్వాత ఆమె జోరు పెరుగుతుందని అందరూ ఊహించారు, కానీ పెద్దగా కొత్త అవకాశాలు రాలేదు.

### చేతిలో ఉన్న సినిమాలు

ప్రస్తుతం ఆషికా రంగనాథ్ "గతవైభవ" అనే కన్నడ చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా కన్నడ పరిశ్రమలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక తమిళంలో కార్తి సరసన "సర్దార్ 2" చిత్రంలో నటించే ఛాన్స్ కొట్టేసింది. ఈ రెండు సినిమాలు మంచి విజయాన్ని అందిస్తే, ఆమె కెరీర్ మరింత స్థిరపడే అవకాశముంది.తెలుగులో అయితే "విశ్వంభర" అనే చిత్రంలో నటిస్తోంది. అయితే, ఈ సినిమాలో ఆమె పాత్రకు ఎంత ప్రాధాన్యత ఉందో ఇంకా తెలియరాలేదు. తెలుగు పరిశ్రమలో ఆమెకు తిరిగి మంచి క్రేజ్ రావాలంటే "నా సామిరంగ" లాంటి మరో మంచి సినిమా దక్కాలి. అప్పుడు మాత్రమే ఆమె స్టార్ హీరోయిన్స్ లిస్టులో చేరే అవకాశం ఉంటుంది. ఓ కథానాయిక సినీ పరిశ్రమలో నిలదొక్కుకోవాలంటే కేవలం అందం మాత్రమే కాదు, మంచి అవకాశాలు కూడా అవసరం. ఆషికా రంగనాథ్ కన్నడలో ఇప్పటికే స్టార్ హీరోయిన్‌గా మంచి క్రేజ్ సంపాదించుకుంది. తెలుగు, తమిళ పరిశ్రమల్లో కూడా ఆమెకు అవకాశాలు వచ్చాయి కానీ, స్ట్రాంగ్ పాయింట్‌గా నిలిచే సినిమాలు ఇప్పటికీ కరువైనట్లే. తెలుగులో ఒక బిగ్ ప్రాజెక్ట్ దక్కించుకుని, స్టార్ హీరోల సరసన నటిస్తే ఆమె క్రేజ్ మరింత పెరుగుతుంది. "నా సామిరంగ" తర్వాత వచ్చిన గ్యాప్‌ను అధిగమించి, మళ్లీ టాలీవుడ్‌లో రాణించాలంటే, ఓ మరిచిపోలేని పాత్ర అవసరం. అప్పటివరకు, ఈ కన్నడ బ్యూటీ తన కెరీర్‌ను ఎలా ప్లాన్ చేసుకుంటుందో చూడాలి!



# జైలర్ 2 షూటింగ్...

సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ ఎంతటి ఘన విజయాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా రజినీకాంత్ కెరీర్‌లోనే అద్భుతమైన హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్టైనర్ ఏకంగా రూ. 700 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. అనిరుద్ రవిచందర్ అందించిన సంగీతం ఈ సినిమాకు అదనపు ఆకర్షణగా మారింది.

### క్రేజీ అప్డేట్

జైలర్ అపారమైన విజయం సాధించిన తర్వాత, దీనికి సీక్వెల్‌గా జైలర్ 2 రాబోతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సంక్రాంతి సందర్భంగా విడుదలైన జైలర్ 2 టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మొదటి పార్ట్‌లో రజినీకాంత్‌తో కలిసి రమ్యకృష్ణ, వినాయకన్, తమన్నా భాటియా, వసంత్ రవి, మీర్నా మీనన్, యోగి బాబు నటించగా, ఈ సీక్వెల్‌లోనూ ఇదే తారాగణం కొనసాగనుంది.

### యాక్షన్, అధిక వైలెన్స్

ఈసారి జైలర్ 2 మరింత యాక్షన్-ప్యాక్డ్ మూవీగా రూపొందుతోంది. టీజర్ చూస్తేనే ఈ చిత్రంలో భారీ స్థాయిలో వైలెన్స్, ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండబోతున్నాయని స్పష్టమవుతోంది. అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా, టీజర్‌లో అనిరుధ్, దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కనిపించడం ఆసక్తికరమైన విషయంగా మారింది.

### షూటింగ్ ఎప్పటి నుంచి

సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ మాస్ ఎంటర్టైనర్ షుటింగ్ మార్చి 10, 2025న చెన్నైలో గ్రాండ్‌గా ప్రారంభం కానుంది. తొలి పార్ట్‌కు వచ్చిన స్పందనను దృష్టిలో ఉంచుకుని, సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, భారీ బడ్జెట్‌తో రూపొందించనున్నారు.

### అంచనాలు భారీగా

జైలర్ చిత్ర విజయం తర్వాత, రజినీకాంత్ అభిమానులు జైలర్ 2 కోసం భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. అద్భుతమైన స్క్రీన్‌ప్లే, పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలిమెంట్స్ ఈ చిత్రాన్ని మరింత మాస్ అప్పీల్‌తో తెరకెక్కించనున్నారు.యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన జైలర్ సినిమాలో సూపర్ స్టార్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించారు. నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో తెరకెక్కిన జైలర్ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అటు కోలీవుడ్ తో పాటు ఇటు టాలీవుడ్ లోనూ ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. జైలర్ సినిమాలో సూపర్ స్టార్ కు జోడీగా రమ్యకృష్ణ నటించారు. స్క్రీన్ ప్లే పరంగానూ, కలెక్షన్ల పరంగానూ జనాల ఆదరణ పొందింది జైలర్ సినిమా. అలాగే జైలర్ సినిమాలో మోహన్ లాల్, శివరాజ్ కుమార్ గెస్ట్ రోల్స్ లో కనిపించారు. జైలర్ 2 సినిమా టీజర్ ను విడుదల చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జైలర్ 2 టీజర్ ను విడుదల చేశారు. జైలర్ 1లో రజనీకాంత్‌తో కలిసి రమ్యకృష్ణ, వినాయకన్, తమన్నా భాటియా, వసంత్ రవి, మీర్నా మీనన్, యోగి బాబు నటించారు. ఇదే టీమ్ ఇప్పుడు జైలర్ 2లోనూ కనిపించనున్నారు. ఈ సినిమాను కూడా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నాడు దర్శకుడు నెల్సన్.




# సమంత సంచలన వ్యాఖ్యలు



భారతదేశంలో నెంబర్ వన్ హీరోయిన్ గా అందాల ముద్దుగుమ్మ సమంత చెలామణి అవుతోంది. రెండు సంవత్సరాలకు పైగా ఒక్క సినిమా కూడా చేయనప్పటికీ ఆమె దీపికా పదుకొనే, అలియా భట్ లాంటివారిని వెనక్కినెట్టి మరీ మొదటిస్థానంలో ఉండటం అంటే సాధారణమైన విషయం కాదని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇటీవలే సిటాడెల్ రీమేక్ హనీబన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకులను పలకరించిన సమంత అది మంచి విజయం సాధించడంతో ఉత్సాహంగా ఉంది. ప్రస్తుతం రక్త్ బ్రహ్మాండ్ అనే సిరీస్ తోపాటు మాఇంటి బంగారం అనే సినిమా చేస్తోంది.

### సమంతకు రెండేళ్ల విరామం: వ్యక్తిగత జీవితంలో కష్టాలు

సమంత నటనలో ప్రతిభ మాత్రమే కాకుండా, తన వ్యక్తిగత జీవితంలో కూడా ఎంతో కష్టాలను ఎదుర్కొంది. నాగచైతన్యతో విడాకులు తీసుకున్న తర్వాత సమంత తన ఆరోగ్య సమస్య అయిన మయోసైటిస్‌తో పోరాడింది. ఈ ప్రస్తావన ఒక భారీ జఠిలమైన ఒత్తిడి తీసుకొచ్చింది. తన ఇబ్బందులకు మిక్స్ చేసిన అనేక ఇతర ప్రదేశాలలో వివాదాలు, సమంత సినిమాలు చేస్తూ వ్యతిరేకతను ఎదుర్కొంది. ఈ విరామం సమంతకు ఒక పెద్ద పాఠమైంది. ఆమెను చాలా మంది పత్రికల్లో, సోషల్ మీడియా చర్చల్లో బాగా విమర్శించగా కూడా, సమంత తన గోప్యతను, సాఫ్ట్ స్కిల్స్‌ను కనబరిచింది. రెండు సంవత్సరాల విరామం తర్వాత, ఆమె మళ్ళీ తన కెరీర్ లో కొత్త శక్తిని పునఃప్రారంభించింది.

### సమంత రాబోయే ప్రాజెక్టులతో ఉత్సాహంగా

తాజాగా సమంత "సిటాడెల్" రీమేక్ హనీబన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో ఆమె నటన అద్భుతంగా ఉండటంతో, అభిమానులు ఆమెపై మరింత ఆసక్తి చూపిస్తున్నారు. ఈ వెబ్ సిరీస్ మంచి విజయం సాధించిన తర్వాత సమంత మరిన్ని ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రస్తుతం ఆమె "రక్త్ బ్రహ్మాండ్" అనే సిరీస్‌తో పాటు "మాఇంటి బంగారం" అనే సినిమాలో కూడా నటిస్తోంది. ఈ ప్రాజెక్టులు ఆమె కెరీర్‌కు మరో లెవెల్‌ను తీసుకురావడం ఖాయం.

### నగచైతన్యతో విడాకులు: నెట్‌జన్ల స్పందనలు

సమంత తన విడాకులు అనంతరం చాలా మంది నెట్‌జన్ల ప్రశ్నలను ఎదుర్కొంది. నాగచైతన్యతో విడాకులు తీసుకున్న సమంత, తన శక్తిని పునరుద్ధరించడానికి, తన కెరీర్‌ను మళ్ళీ తెరవడానికి చాలా కాలం పని చేసింది. ఆమె దృష్టిలో, జీవితం ఈ క్లిష్ట సమయంలో గడపడం కేవలం ఒక భాగమట. ఈ విషయంపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "ఇంతటితో ఏమీ అయిపోలేదని, ముందు చాలా ఉందని, నేను బలంగా పైకి లేస్తానని" తెలిపింది. ఆమె వ్యక్తిగత సమస్యలను, ఆరోగ్య సమస్యలను భరించి, సుదీర్ఘంగా తన కెరీర్‌ను పునరుద్ధరించడానికి కృషి చేసింది. తమ మధ్య ఉన్న సంబంధంపై విలేకరులతో మాట్లాడిన సమంత, "పెద్ద ప్రెజర్‌ను ఎదుర్కొన్నప్పటికీ, షుటింగ్ సమయంలో నాకు తెలిసి అవేవీ కనబడేలా ఉండదు" అని అన్నారు. నటుడిగా సమంత అద్భుతం చూపించినట్లు, ఈ ఇంటర్వ్యూలో వరుణ్ ధావన్ కూడా మెచ్చుకున్నాడు.

### సమంత సినిమా విరామం: వెబ్ సిరీస్‌ల వైపు దృష్టి

సమంత దృష్టిలో, సినిమాలకు విరామం తీసుకున్న తర్వాత ఆమె వెబ్ సిరీస్‌లలో పెద్దగా దృష్టి సారించింది. అవి ఇప్పుడు ఆమె కెరీర్‌ను పునఃప్రారంభించడానికి ఒక మంచి వేదికగా మారాయి. "సిటాడెల్" రీమేక్ తరువాత మరిన్ని వెబ్ సిరీస్‌లు ఆమె నాకిన పాత్రలను కొనసాగించాలని కోరుకుంటున్నారు.

సమంత వ్యాఖ్యలు: నెటిజన్ల స్పందన

సమంత ఇచ్చిన వ్యాఖ్యలు నెటిజన్లలో వివిధ రకాలుగా ప్రతిస్పందించాయి. కొందరు ఆమె పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూనే, నాగచైతన్య, శోభిత మధ్య పెళ్లి తరువాత సమంతకు తగిన అవకాశం దక్కలేదని ప్రశ్నిస్తున్నారు. అయితే సమంత తన కెరీర్‌ను ఎదుగుతూనే కొనసాగిస్తూనే ఉంటుందని తేల్చి చెప్పింది.

# కోలుకుంటున్న కల్పనా :వైద్యులు



వైద్యులు ఇటీవల కల్పన ఆరోగ్యంపై కీలక వివరాలను వెల్లడించారు. ఆమె ప్రస్తుతం రికవరీ అవుతోంది. అయితే, ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ ఉందని గుర్తించాం. పూర్తి ఆరోగ్యంగా మారేందుకు కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం ఆక్సిజన్ అవసరం లేదు, ఆమె సాధారణంగా శ్వాస తీసుకుంటున్నారు అని వైద్యులు తెలిపారు. ఇంకా రెండు మూడు రోజుల్లో డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంది అని వివరించారు. లంగ్స్ ఇన్ఫెక్షన్‌కు ఇంకా చికిత్స అవసరమని వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో ఆమెను డిశ్చార్జ్ చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఆక్సిజన్ కూడా తీసేసినట్లు తెలిపారు. కల్పన నార్మల్ గానే శ్వాస తీసుకుంటున్నారని, నిన్నటిదాకా లిక్విడ్ ఫుడ్ అందించాం ఇప్పుడు నార్మల్ ఫుడ్ తీసుకుంటున్నారని వివరించారు. కల్పన నిద్రమాత్రలు అధికంగా తీసుకోవడానికి ప్రధానంగా మానసిక ఒత్తిడే కారణమని వైద్యులు అంచనా వేయడంతో, ఆమెకు మెంటల్ హెల్త్‌పై కౌన్సెలింగ్ అందించారు. మానసిక ఒత్తిడి, డిప్రెషన్ సమస్యలను అధిగమించేందుకు సరైన మానసిక మద్దతు అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కల్పన ఆరోగ్యంపై పలువురు సినీ ప్రముఖులు స్పందిస్తూ, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ప్రముఖ గాయకులు, సంగీత దర్శకులు, సహచర కళాకారులు ఆమె త్వరగా ఆరోగ్యంగా తిరిగి రావాలని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఆమె కోలుకున్న తర్వాత, టాలీవుడ్ మరియు మ్యూజిక్ ఇండస్ట్రీలో ఆమె తిరిగి ఎలా కొనసాగుతుందో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఆమెకు మంచి పాటలు, ప్రాజెక్టులు రావాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. మ్యూజిక్ ఇండస్ట్రీలో ఆమె సేవలను గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు కూడా ప్లాన్ చేస్తున్నారు. కల్పన ఆరోగ్య పరిస్థితిపై అభిమానుల కంగారు తగ్గినప్పటికీ, ఆమె పూర్తి స్థాయిలో కోలుకునే వరకు నిరీక్షించాల్సిన అవసరం ఉంది. ఆమెకు పూర్తి ఆరోగ్యాన్నివ్వాలనే ఉద్దేశంతో వైద్యులు నిరంతరం శ్రమిస్తున్నారు. అభిమానులు, సినీ ప్రముఖులు ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో సందేశాలు పంపిస్తున్నారు. ఈ ఘటన తర్వాత మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టమైంది. కల్పన త్వరగా కోలుకొని మళ్లీ తన పాటలతో ప్రేక్షకులను అలరించాలనే ఆశతో అందరూ ఎదురుచూస్తున్నారు.

## నా భర్తతో ఎలాంటి మనస్పర్థలు లేవు

### వీడియో విడుదల చేసిన గాయని కల్పన

అధిక మోతాదులో నిద్ర మాత్రలు వేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిన గాయని కల్పన ప్రస్తుతం కోలుకుంటున్నారు. తన భర్తపై మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని దాన్ని ఆపేయాలని విజ్ఞప్తి చేస్తూ తాజాగా ఓ వీడియో విడుదల చేశారు. ఒత్తిడి కారణంగా నిద్ర పట్టలేదని అందుకే టాబ్లెట్స్ వేసుకున్నట్లు చెప్పారు.

"మీడియాలో మా కుటుంబంపై తప్పుడు ప్రచారం జరుగుతోంది. దాని గురించి అందరికీ వివరణ ఇవ్వాలనుకుంటున్నా. నేను నా భర్త, కుమార్తె సంతోషంగా జీవిస్తున్నాం. నేను 45 సంవత్సరాల వయసులో పీహెచ్‌డీ, ఎల్‌ఎల్‌బీ చేస్తున్నాను. నా భర్త సహకారం వల్లే ఇవన్నీ చేయగలుగుతున్నా. ఆయనతో నాకు ఎలాంటి మనస్పర్థలు లేవు. మా కుటుంబం చాలా అన్యోన్యంగా ఉంది. వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా నిద్ర పట్టడం లేదు. దానికోసం చికిత్స తీసుకుంటున్నాను. వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ లో టాబ్లెట్స్ ఓవర్ డోస్ తీసుకున్నాను. అందువల్లే స్పృహ తప్పి పడిపోయాను. నా భర్త సరైన సమయంలో స్పందించడం, కాలనీవాసుల, పోలీసుల సహాయం వల్ల నేను మీ ముందు ఉన్నాను. త్వరలోనే మళ్లీ నా పాటలతో మిమ్మల్ని అలరిస్తాను. ఆయన సహకారం వల్లే నచ్చిన రంగాల్లో రాణిస్తున్నాను. నా జీవితానికి బెస్ట్ గిఫ్ట్ నా భర్త. నా ఆరోగ్యం గురించి వాకబు చేసిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం కల్పన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈరోజు ఆమెను డిశ్చార్జ్ చేయడం లేదని వైద్యులు తెలిపారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339